నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 04, అక్టోబర్ 2026 16 పేజీలు



## ఆలయంలో ఘనంగా నిత్య కళ్యాణం




2లో..

## 352 ధాన్యం కొనుగోలు కేంద్రాల గుర్తింపు



**రైతులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలి.**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్.**

సూర్యాపేట, అక్టోబర్ 03, ప్రభాతవార్త: ఖరీఫ్ 2026-27 సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లను సజావుగా, పారదర్శకంగా నిర్వహిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో మొత్తం 352 ధాన్యం కొనుగోలు కేంద్రాలను గుర్తించగా, మొదటి దశలో 267 కేంద్రాలను ప్రారంభించేందుకు ప్రతిపాదించినట్లు తెలిపారు.

2లో



## ఎండ తీవ్రత

# ఉక్క పోత

- బెంబేలెత్తుతున్న ప్రజలు
- పెరిగిన విద్యుత్ వినియోగం
- తగ్గుతున్న భూగర్భ నీటిమట్టం
- వాతావరణంలో మార్పుతో వరి పైర్లకు తెగుళ్లు
- లోటు వర్షపాతం నమోదు

2 లో..

ప్రభాతవార్త, నడిగూడెం: ఎండలు దంచి కొడుతున్నాయి. ఉష్ణోగ్రతలు పెరుగు తుండడంతో ఉక్క పోత తీవ్రమైంది. ఉబ్బకు జనం బెంబే లెత్తుతున్నారు. వారం రోజుల క్రితం తుఫానుకు భూగర్భ నీటిమట్టం పెరిగి చెరువులు జలకలను సంతరించు కున్నాయి. వారం రోజులుగా తిరిగి ఎండలు దంచి కొడుతుండడంతో భూగర్భ నీటిమట్టం తగ్గడంతో పాటు ఉబ్బతీ వ్రత పెరిగింది. దీంతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఎల్ నినో ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది. తుఫాను రావడంతో రైతులు ఎంతో సంతో షించారు. వరిపైర్లకు సాగునీటి సమస్య ఉండదని భావించారు. తుఫాను రాక రైతుల్లో ఆశలను చిగురింప చేశాయి. ఆ తర్వాత పరిస్థితులు, వాతావరణం యధా విధంగా కొనసాగు తున్నడంతో కథ మొదటికొచ్చింది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వాతా వరణంలో మార్పుతో వరి పైర్లకు తెగుళ్లు సోకుతున్నాయి.




## రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు

# సమన్వయంతో పనిచేయాలి

**ప్రతి 30 కి.మీ.కు అంబులెన్స్, క్రేన్, హెల్పర్ ఏర్పాటు చేయాలి**

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

**నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త. అక్టోబర్ 3 :** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖల అధికారులు సమన్వయం తో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. నేషనల్ హైవేలపై ప్రతి 30 కిలోమీటర్లకు ఒక అంబులెన్స్, క్రేన్, హెల్పర్‌ను అందుబాటులో ఉంచాలి. శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా రోడ్డు భద్రత కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.....

8వ పేజీలో...

## ప్రమాదం అంచున

# భక్తుల ప్రయాణం!

- యాదగిరిగుట్ట దేవస్థాన బస్టాండ్‌లో కరువైన భద్రతా చర్యలు
- తోపులాటల మధ్య ఆర్టీసీ బస్సులు ఎక్కుతున్న భక్తులు..
- పరిమితికి మించి ప్రయాణం

2 లో..




# ప్రమాదం అంచున భక్తుల ప్రయాణం!

మొదటి పేజీ తరువాయి

**యాదగిరి గుట్ట అక్టోబర్ 03, (ప్రభాత వార్త ):** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసిం హస్వామి దర్శనానికి వచ్చే భక్తుల భద్రత ప్రశ్నార్థకంగా మారుతోంది. కొండపై ఉన్న దేవస్థాన బస్టాండ్‌లో భక్తులు ఆర్టీసీ బస్సుల ఎక్కే సమ యంలో తీవ్ర తోపులాట చోటు చేసుకుంటుండ టంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగు తుందోనన్న ఆందోళన వ్యక్త మవుతోంది. భక్తుల రద్దీకి అనుగుణంగా భద్రతా ఏర్పాట్లు లేకపోవడంతో వృద్ధులు, మహి ళలు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారని భక్తులు వాపోతున్నారు.

## బస్సు వస్తే చాలు.. తోపులాటే!

దేవస్థాన బస్టాండ్‌కు ఆర్టీసీ బస్సు చేరుకోగానే భక్తులు ఒక్కసారిగా బస్సు ఎక్కేందుకు పరుగులు తీస్తున్నారు. దీంతో బస్టాండ్‌లో తోపులాట పరిస్థి తులు నెలకొంటున్నాయి. బస్సుల్లో సీట్లు, నిలబడే స్థలం కోసం ఒకరిని ఒకరు నెట్టు కుంటూ ఎక్కుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయని భక్తులు చెబుతున్నారు. రద్దీ సమయంలో క్యూలైన్లు ఏర్పాటు చేసి, వరుస క్రమంలో భక్తులను బస్సుల్లోకి పంపించాల్సి ఉన్నప్పటికీ అలాంటి వ్యవస్థ సక్రమంగా అమలు కావడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## పరిమితికి మించి ప్రయాణం

భక్తుల రద్దీ అధికంగా ఉన్న సమయాల్లో బస్సుల్లో పరి మితికి మించి ప్రయాణికులు ఎక్కుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. నిలబడేందుకు కూడా స్థలం లేని పరిస్థితుల్లో భక్తులు బస్సుల్లోకి ఎక్కుతుం డటం ప్రమాదానికి దారితీసే అవకాశం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకించి వృద్ధులు, చిన్నా రులు, మహిళలు తోపులా టలో ఇబ్బందులకు గురవుతు న్నారని చెబుతున్నారు. బస్సు బయలుదేరే సమయంలో కూడా



భక్తులు సురక్షితంగా ఉన్నారో లేదో పరిశీలించాల్సి న సిబ్బంది తగినంత శ్రద్ధ చూపడం లేదని భక్తులు ఆరోపిస్తున్నారు.

## గత ఘటనల నుంచి గుణపాఠం లేదా?

కొండపై భక్తుల రద్దీ కొత్త విషయం కాదని, గతంలో కూడా రద్దీ సమయంలో పలు ప్రమాదాలు చోటుచేసుకు న్నాయని భక్తులు గుర్తుచేస్తు న్నారు. అయినప్పటికీ ముందస్తు భద్రతా చర్యలు తీసుకోవడంలో అధి కారులు నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. భక్తుల రద్దీ పెరిగే పండుగలు, వారాంతాలు, ప్రత్యేక పర్వది నాల్లో పరిస్థితి మరింత తీవ్రంగా మారే అవకాశం ఉన్నప్పటికీ బస్టాండ్ వద్ద ముందస్తు ఏర్పాట్లు ఎందుకు చేయడం లేదని ప్రశ్నిస్తున్నారు.

## చూస్తూ ఉండిపోతున్న భద్రతా సిబ్బంది?

బస్టాండ్‌లో భక్తులు తోపులాట చేసుకుంటూ బస్సులు ఎక్కుతున్న సమయంలో ఎస్పీఎఫ్, హోంగార్డు సిబ్బంది విధుల్లో ఉన్నప్పటికీ పరిస్థితిని నియంత్రించడంలో తగిన చర్యలు తీసుకోవడం లేదని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భక్తులను వరుసలో నిలబెట్టడం, బస్సు సామర్థ్యానికి అనుగుణంగా ప్రయాణికులను అనుమతించడం, బస్సు తలుపుల వద్ద రద్దీని నియంత్రించడం వంటి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. భద్రతా సిబ్బంది కేవలం ప్రేక్షకులుగా ఉండకుండా విధుల్లో చురుగ్గా వ్యవహరించాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రమాదం జరిగాకే మేల్కొంటారా?"

భక్తుల రద్దీ ప్రతి రోజూ కనిపిస్తూనే ఉంది. బస్సు ఎక్కే సమయంలో తోపులాట జరుగుతున్నా పట్టించుకునే నాధుడు లేడు. ఏదైనా పెద్ద ప్రమాదం జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే ముందే భద్రతా చర్యలు చేపట్టాలి" అని పలువురు భక్తులు కోరుతున్నారు. దేవస్థాన బస్టాండ్‌లో ప్రత్యేకంగా క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు రద్దీని పర్యవేక్షించేందుకు అదనపు భద్రతా సిబ్బందిని నియమించాలని వారు సూచిస్తున్నారు.

## భక్తుల భద్రతకు ప్రాధాన్యం ఎప్పుడు?

యాదాద్రికి నిత్యం వేలాది మంది భక్తులు వస్తుండటంతో వారి రాకపోకలకు సంబంధించిన భద్రత అత్యంత కీలకంగా మారింది. ముఖ్యంగా కొండపైకి, కొండపై నుంచి భక్తులను తరలించే బస్సుల వద్ద క్రమశిక్షణ తప్పనిసరిగా ఉండాల్సి న అవసరం ఉంది. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని బస్టాండ్‌లో ప్రత్యేక క్యూలైన్లు, బ్యారికేడ్లు, రద్దీ నియంత్రణ సిబ్బంది, బస్సుల వద్ద పర్యవేక్షణ, సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కకుండా చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే.. ప్రమాదం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవ డమే అసలైన భద్రత. దేవస్థాన అధికారులు, ఆర్టీసీ, ఎస్పీఎఫ్, హోంగార్డు సిబ్బంది సమన్వ యంతో భక్తుల ప్రయాణాన్ని సురక్షితంగా మార్చాల్సి న అవసరం ఉందని భక్తులు కోరుతున్నారు.

---

# 352 ధాన్యం కొనుగోలు కేంద్రాల గుర్తింపు

**మొదటి పేజీ తరువాయి..**మొదటి దశలో ప్రారంభించే కేంద్రాల్లో మౌలిక వసతులు, తూకం, నాణ్యత పరీక్ష, గన్నీ సంచులు, టార్పాలిన్లు, హమా లీలు, రవాణా, నిల్వ తదితర ఏర్పాట్లను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో తూకం యంత్రాలు, తేమ మీటర్లు, ప్యాడీ క్లీనర్లు, గన్నీ సంచులు, టార్పాలిన్లు, హమాలీలు తదితర సదు పాయాలను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. వర్షాల కారణంగా ధాన్యం తడవకుండా రైతులకు అవసరమైన మేరకు టార్పాలిన్లను సిద్ధంగా ఉంచాలని, ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. రైతులకు టోకెన్ల జారీ ప్రక్రియను ఎలాంటి అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా నిర్వ హించాలని తెలిపారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో ఎక్కువ కాలం నిల్వ ఉంచకుండా సత్వరమే సంబంధిత గోదాములకు తరలించేలా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. రవాణాకు అవసరమైన వాహనాలను ముందుగానే సిద్ధంగా ఉంచి, సంబంధిత రవాణా కాంట్రాక్టర్లు, అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ధాన్యం రవాణా వాహనాల కదలికను జీపీఎస్ ద్వారా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన వివరాలను ఓపీఎంఎస్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, ఎలాంటి జాప్యం లేకుండా రైతులకు చెల్లింపులు జరిగేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత కలిగిన సన్న, సన్నరకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో మధ్యవర్తుల ప్రమేయానికి ఎట్టి పరిస్థితుల్లోనూ తావు లేకుండా రైతుల నుంచి నేరుగా ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు జరిగేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులకు నష్టం కలిగించే విధంగా ఏవైనా అక్రమాలు లేదా తప్పిదాలు జరిగినట్లు గుర్తించినట్లయితే బాధ్యులపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కొనుగోళ్లు, నాణ్యత పరీక్ష, తూకం, రవాణా, గోదాం నిల్వ, ఓపీఎంఎస్ నమోదు, రైతులకు చెల్లింపులు తదితర అంశాలను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. హరి సింగ్, జిల్లా పౌరసరఫరాల అధికారి వి. మోహన్ బాబు, జిల్లా మేనేజర్ (సివిల్ సప్లైస్) వి. శ్రీధర్ రెడ్డి, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేష్ కుమార్, జిల్లా సహకార సూపరింటెండెంట్ కె. అంజయ్య, ఏఎస్‌ఓ శ్రీనివాస్ రెడ్డి, సివిల్ సప్లైస్ అసిస్టెంట్ మేనేజర్ బెన్నర్జీ, డీఎంఓ/మెప్మా రమేష్ నాయక్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు, పాల్గొన్నారు.

---

# ఎండ తీవ్రత...ఉక్క పోత

మొదటి పేజీ తరువాయి

అగ్గి తెగులు, దోమపోటు తదితర తెగుళ్ల సోకడంతో అన్నదాత నివారణ చర్యలను చేపట్టారు. ఇప్పటికే పెట్టుబడి పెరిగి అప్పుల పాలైన అన్నదాత తెగుళ్ల నివారణకు వివిధ రకాల మందులను పిచికారి చేస్తున్నదంతో పెట్టుబడి మరింత పెరుగుతుంది. దీంతో ఆందోళన చెందు తున్నారు. పరిస్థితులు ఇదేవిధంగా కొనసాగితే వరి పైర్లు ఎండిపోక తప్పదు. తద్వారా పంట దిగుబడి తగ్గి అన్నదాత తీవ్రంగా నష్ట పోనున్నారు. ప్రస్తుతము సాగర్ ఎడమ కాలువ నీరు కూడా నిలిపివేశారు. రైతులు బోర్లు, వ్యవసాయ బావులు, చెరువులపై ఆధారపడ్డారు. వాటిల్లో కూడా నీటిమట్టం తగ్గుతుండంతో ఆందోళన చెందుతున్నారు. ఇది ఇలా ఉండగా ఉష్ణోగ్రతలు పెరగడంతో విద్యుత్ వినియోగం కూడా పెరిగింది. కూలర్లు, ఫ్యాన్లు, ఏసీలు వినియోగిస్తున్నారు. ఈ క్రమంలో విద్యుత్ వినియోగం మరింత పెరిగి గృహజ్యోతి పథకం వర్తించని పరిస్థితులు నెలకొంటున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా వర్షపాతం నమోదు కూడా తక్కువగానే ఉంది. లోటు వర్షపాతం నమోదు అయినట్లు అధికారులు పేర్కొం టున్నారు. సూర్యాపేట జిల్లాలో 23 మండలాలు ఉండగా 14 మండలాల్లో లోటు వర్షపాతం నమోదయింది. 9 మండలాలలో సాధారణ వర్షపాతం నమోదయింది. సూర్యాపేట జిల్లాలో సాధారణ వర్షాపాతం 571.8 మిల్లీ మీటర్లకు గాను 439.1 మిల్లీమీటర్లు మాత్రమే వర్షం కురిసింది. 23 శాతం లోటు వర్షపాతం నమో దయింది. అదేవిధంగా నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో సైతం తక్కువ వర్షపాతం నమోదైంది. మరో నెల రోజులు గడిస్తే వర్షాకాలం ముగుస్తుంది. ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు ఆశాజనకంగా లేకపోవడంతో పంటలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. అంతేకాకుండా గృహాలపై కూడా ప్రభావం చూపుతుంది. ఉష్ణోగ్రతల పెరుగుదల ఒక్క పోత కు జనం తట్టుకోలేక పోతున్నారు. ఈశాన్య రుతుపవనాలు సైతం అనుకున్నంతగా అనుకూలంగా లేవని భారత వాతావరణ శాఖ అంచనా వేస్తుంది. మరో నెల రోజులు గడిస్తే వానకాలం పంటలు కోతకు వస్తాయి. పరిస్థితులను గమనిస్తే పంట దిగుబడి తగ్గే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. డిసెంబర్లో తిరిగి యాసంగి పంటల సాగు మొదలవుతుంది. 2027 ఫిబ్రవరి వరకు ఎల్ నినో ప్రభావం ఉంటుందని భారత వాతావరణ శాఖ పేర్కొనడంతో యాసంగి పంటలకు కూడా అనుకూల వాతావరణం ఉంటుందని రైతులు భావించటం లేదు. ఈ సంవత్సరం తీవ్ర వర్షాభావ పరిస్థితులు రైతులపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఈశాన్య ఋతుపవనాలు సైతం నవంబర్ చివరి వారంలో వెళ్లిపోతాయి. ఎల్ నినో ప్రభావం డిసెంబర్ నుండి అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ పేర్కొనడంతో యాసంగి పంటల సాగు కూడా ఆశాజనకంగా ఉండదు. యాసంగి పంటలకు నీరు ఇచ్చే పరిస్థితులు కనిపించడం లేదు. తాగునీటి అవసరాల నిమిత్తం నీరు ఇచ్చేందుకు ప్రభుత్వము ప్రయత్నిస్తుంది. కానీ పంటలకు ఇవ్వడము కష్టతరంగా ఉంది. ముందు ముందు విద్యుత్ వినియోగం మరింత పెరగనుంది. ఇప్పటికే విద్యుత్ సరఫరా లో తరచుగా అంతరాయాలు ఏర్పడు తున్నాయి. ఎల్ నినో ప్రభావం మరింత తీవ్రమైతే విద్యుత్ సరఫరా కూడా ఇబ్బందిగా మారనుంది. భవిష్యత్తు కాలాన్ని తలచుకొని ఒకవైపు ప్రజలు మరోవైపు రైతులు ఆందోళన చెందుతున్నారు. ఏది ఏమైనాప్పటికీ వానాకాలం, యాసంగి సీజన్లలో రైతులకు ఇబ్బందులు తప్పవు. పంటల దిగుబడి తగ్గి నష్టపోయే పరిస్థితులు నెలకొంటున్నాయి.

---

# ఆలయంలో ఘనంగా నిత్య కళ్యాణం

మొదటి పేజీ తరువాయి

**యాదగిరిగుట్ట అక్టోబర్ 03 (ప్రభాతవార్త ):** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర సింహస్వామి దేవస్థానంలో శని వారం స్వామి అమ్మ వార్ల ప్రత్యేక పూజలతో పాటు స్వామి అమ్మవార్ల నిత్య కళ్యాణాన్ని ఆలయ అర్చ కులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా స్వామి అమ్మ వార్లకు ఉదయం పంచామృ తాలతో అభిషేకించి పట్టు వస్త్రా లను ధరింపజేసి వివిధ రకాల పుష్పమాలికలతో శోభాయ మానంగా అలంకారం చేశారు. అలాగే స్వామి అమ్మవార్లను ప్రత్యేక పీఠంపై అధిష్టింప చేసి నిత్య కళ్యాణాన్ని నిర్వహిం చారు. అనంతరం సువర్ణ పుష్పార్చన గావించారు. అనం తరం స్వామి అమ్మ



వార్లకు సుదర్శన హోమాన్ని నిర్వహిం చారు. ఈ పూజలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పూజలో హాజరైన భక్తులకు స్వామి అమ్మవార్ల తీర్థప్రసా దాలను ఇవ్వడం చేశారు. దర్శనానికి వచ్చిన భక్తులు కొండకిందగల విష్ణు పుష్క రణలో పుణ్య స్నానాలు ఆచ రించి స్వామివారి మెట్ల దారిలో వెళ్లి దర్శనం చేసుకు న్నారు. ఈ కార్యక్రమం లో ఆలయ ప్రధానా ర్చకులు కాండూరి వెంకటాచా ర్యులు, సురేంద్ర ఆచార్యులు, శ్రీధర చార్యులు, మంగళగిరి నరసింహమూర్తి, శ్రీనాథ చార్యులు, ఆలయ అధికా రులు సురేందర్ రెడ్డి, వాసం వెంకటేశు, నాగరాజు, మాటూరి వెంకటేశు తదిత రులు పాల్గొన్నారు.

# మోటార్ సైకిళ్ల దొంగలు అరెస్ట్

**రూ.3 లక్షల విలువైన 9 మోటార్ సైకిళ్లు స్వాధీనం**

**సిఐ జి.చరమందరాజు**

**గరిడేపల్లి,అక్టోబర్ 03,ప్రభాతవార్త:**





ఇండ్ల ఆవరణలో పార్క్ చేసి ఉంచిన ద్విచక్ర వాహనాలను దొంగలించి వాటిని మరోప్రాంతంలో విక్రయిస్తున్న 3 ముఠాసభ్యులను గరిడేపల్లి పోలీసులు పట్టుకున్నారు. గరిడేపల్లి పోలీస్‌స్టేషన్ ఆవరణ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో హుజూర్‌నగర్ సిఐ చరమందరాజు వివరాలు వెల్లడించారు. సిఐ వివరాల ప్రకారం కలకోవా గ్రామానికి చెందిన మండవ శివశంకర్ గతనెల 29న తన హీరోడీలక్స్ మోటార్ సైకిల్ పై కీతవారి గూడెం గ్రామంలోని తన మామ ఇంటికి వచ్చి రాత్రి సమయంలో ఇంటి ముందు బైక్‌ను నిలిపి అక్కడే నిద్రించాడు. మరుసటి ఉదయం లేచి చూచేసరికి బైక్ కనపడలేదు.బైక్ చోరీకి గురైందని గ్రహించిన శివశంకర్ గరిడేపల్లి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.కేసునమోదు చేసిన పోలీసులు దర్యాప్తు లో బాగంగా మండల కేంద్రంలోని కల్మల్‌చేరువు అడ్డరోడ్ వద్ద ఎస్సై శ్రీకాంత్‌గౌడ్ తన సిబ్బంది తో కలిసి వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, ఇద్దరు యువకులు మోటార్ సైకిల్‌పై మిర్యాలగూడ వైపు వెళ్తూ పోలీసులను చూసి తప్పించుకునేందుకు ప్రయత్నించారు.వారి పై అనుమానం వచ్చిన పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడట్టు నేరం అంగీకరించారు.వారిని పోలీసు స్టేషన్ కు తరలించి మరింత లోతుగా విచారించిన పోలీసులకు మరికొన్ని చోరీల వెలుగులోకి వచ్చాయి.విచారణలో నేరస్తులు తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి గ్రామానికి చెందిన కారు మెకానిక్ తోకల మధు, ప్రస్తుతం గరిడేపల్లి లో నివశిస్తున్న తమిళనాడు తిరుప్పూర్ జిల్లా మడతకులం గ్రామనికి చెందిన కేమ ముగేష్ కుమార్, పొనుగోడు గ్రామానికి చెందిన షేక్ జానీపాషా,మరో మైనర్ బాలుడు ముఠాగా ఏర్పడి కోదాడ సూర్యాపేట,మిర్యాలగూడ, దామరచర్ల, రామన్నపేట, నార్కట్‌పల్లి, కీతవారి గూడెం తదితర ప్రాంతాల్లో మోటార్ సైకిళ్లను దొంగిలించినట్లు విచారణలో నేరం అంగీకరించారని సిఐ తెలిపారు. దొంగిలించిన బైక్‌లలో 6 మోటార్ సైకిళ్లను జానీపాషాకు అప్పగించగా వాటిని రిపేరు,రీమోడల్ చేసి విక్రయించేందుకు ప్రయత్నించినట్లు పోలీసులు తెలిపారు. చోరీ వాహనాలు కొనుగోలు చేయడం అలవాటుగా మారిన జానీపాషా నిందితులకు రూ 5,000 అడ్వాన్స్‌గా ఇచ్చి మరిన్ని మోటార్ సైకిళ్ల దొంగిలించి తీసుకురావాలనినట్లువిచారణలో వెల్లడైందన్నారు . దొంగిలించిన మోటార్ సైకిళ్లను విక్రయించి, వచ్చిన డబ్బును అందరూ కలిసి పంచుకోవాలని నిందితులు పథకం వేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.అందులో బాగంగానే కీతవారిగూడెం లో దొంగిలించిన బైకును మధు, ముగేష్ కుమార్ ఇద్దరూ కలిసి పొనుగోడు గ్రామంలో విక్రయించేందుకు వెళుతుండగా వాహన తనిఖీల్లో పట్టుబడ్డట్లు సి ఐ తెలిపారు. ఈ సంధర్భంగా సి ఐ మాట్లాడుతూ ప్రజలు తమ వాహనాలను పార్కు చేసేటప్పుడు అశ్రద్ధ వహించవద్దని సురక్షితంగా పార్క్ చేసుకోవాలని,వాహనాలకు తప్పనిసరిగా లాక్ వేసుకోవడంతో పాటు వీలైనంత వరకు సీసీ కెమెరాల పరిధిలో నిలిపి ఉంచాలని సిఐ చరమందరాజు సూచించారు.మీడియా సమావేశంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు .

# నేరాలు-దారుణాలు

## చెట్లకు అంటుకున్న మంటలు భయాందోళనలో స్థానికులు

**యాదగిరిగుట్ట అక్టోబర్ 03, (ప్రభాత వార్త):**



యాదగిరిగుట్ట పట్టణంలోని గుండపల్లి గ్రామ సమీపంలో రోడ్డుకు ప్రక్కనగల ఖాళీస్థలం లోని తాటి చెట్లకు ఒక్కసారిగా మంటలు అంటుకుని ఎగిసి పడడంతో రహదారిపై వెళుతున్న వాహనదారులు ఒకసారిగా భయాందోళనకు గురయ్యారు. దీంతో ఎటువంటి ప్రమాదం జరగకుండా ముందస్తు చర్యగా దాదాపు రెండు గంటలపాటు కరెంటు నిలిపి వేశారు. విషయాన్ని తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి వచ్చి మంటలు ఆర్పడంతో పెను ప్రమాదం తప్పినట్టు స్థానికులు తెలి పారు.ఈ మంటలు గుర్తు తెలియని వ్యక్తులు అగ్గిపుల్ల వేయడంతో మంటలు అంటు కున్నట్లు స్థానికులు తెలిపారు. ఎగిసిపడుతున్న మంటలను చూసి ఒక్కసారిగా స్థానికులు ఉలిక్కిపడ్డారు.

# చిట్టీలు, అధిక రాబడి పేరుతో రూ.6.24 కోట్ల వసూళ్లు

- ప్రభుత్వ ఉపాధ్యాయుడు, భార్య అరెస్ట్
- రూ.3.05 కోట్ల బకాయిలు.
- ఇతర బాధితులు ఉంటే ఆధారాలతో పోలీసులను సంప్రదించాలి.
- డీఎస్పీ ప్రసన్న కుమార్

**సూర్యాపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త:**




చిట్టీలు, డెయిలీ కలెక్షన్లు, అధికరాబడుల పేరుతో ప్రజలు, తోటి ఉద్యోగులు, పరిచయస్తుల నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేసి మోసానికి పాల్పడిన కేసులో ప్రభుత్వ ఉపాధ్యాయుడు, అతని భార్యను చివ్వెంల పోలీసులు అరెస్ట్ చేశారు. చివ్వెంల మండలం యెనగండి తండాకు చెందిన బానోత్ రాజు (44), అతని భార్య బానోతు అనూష (33)ను అరెస్ట్ చేసి న్యాయస్థానం ఎదుట హాజరుపరుస్తున్నట్లు సూర్యాపేట డివిజన్ డీఎస్పీ ప్రసన్న కుమార్ తెలిపారు.సూర్యాపేట డివిజన్ డీఎస్పీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. పోలీసుల దర్యాప్తు ప్రకారం బానోత్ రాజు 2015 నుంచి తన భార్య అనూష సహకారంతో డెయిలీ కలెక్షన్లు, చిట్టీల వ్యాపారం నిర్వహించినట్లు తెలిపారు. అధిక రాబడులు, నెలవారీ చెల్లింపులు ఇస్తామని నమ్మించి పలువురి నుంచి భారీ మొత్తంలో నగదు సేకరించినట్లు పేర్కొన్నారు. భూములు కొనుగోలు చేస్తున్నామని నమ్మించి కొందరి నుంచి నగదు తీసుకున్నట్లు, చిట్టీల గడువు పూర్తయినప్పటికీ డబ్బులు తిరిగి చెల్లించకుండా మోసానికి పాల్పడినట్లు దర్యాప్తులో వెల్లడైందన్నారు. సేకరించిన నగదులో కొంత మొత్తాన్ని వ్యక్తిగత అవసరాలు, ఆస్తుల కొనుగోలుకు వినియోగించినట్లు పోలీసులు గుర్తించారు. మిగిలిన మొత్తాన్ని సుమారు 500 నుంచి 600 మందికి రూ.10 వేల నుంచి రూ.2 లక్షల వరకు నెలకు 10 శాతం వరకు అధిక వడ్డీకి అప్పుగా ఇచ్చినట్లు దర్యాప్తులో గుర్తించినట్లు డీఎస్పీ తెలిపారు.రూ.6.24 కోట్ల మేర లావాదేవీలు కేసులో ఇప్పటివరకు గుర్తించిన వివరాల ప్రకారం బాధితుల నుంచి రూ.6,24,50,000 సేకరించినట్లు పోలీసులు తెలిపారు. అందులో రూ.3,18,54,000 తిరిగి చెల్లించగా, ఇంకా రూ.3,05,96,000 బకాయిలు ఉన్నట్లు వెల్లడించారు. నిందితుల నుంచి స్వీకరించిన మొత్తాలు, తిరిగి చెల్లింపులు, ప్రామిసరీ నోట్లు, చెక్కులు, బాండ్లు, భూముల లావా దేవీలకు సంబంధించిన అంశాలపై దర్యాప్తు కొనసాగుతోందని డీఎస్పీ తెలిపారు.

**ఇతర బాధితులు పోలీసులను సంప్రదించాలి:**

బానోత్ రాజు, బానోతు అనూష చేతిలో మోసపోయిన ఇతర బాధితులు ఎవరైనా ఉంటే తమ వద్ద ఉన్న ఆధారాలతో వెంటనే చివ్వెంల పోలీసులను సంప్రదించాలని పోలీసులు కోరారు. అధిక రాబడులు, చిట్టీలు, పెట్టుబడుల పేరుతో ప్రజలను మోసగించేందుకు ప్రయత్నించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ ప్రసన్న కుమార్ హెచ్చరించారు.కేసు దర్యాప్తులో కీలకంగా పనిచేసిన సూర్యాపేట రూరల్ సీఐ జి. రాజశేఖర్, ఎస్‌ఐలు వి. మహేశ్వర్, వెంకన్నతో పాటు సిబ్బంది జనార్ధన్ రెడ్డి, వెంకటేష్‌లను అధికారులు అభినందించారు. విలేకరుల సమావేశంలో చివ్వెంల ఎస్‌ఐ వి. మహేష్ పాల్గొన్నారు.

# అంతర్ జిల్లా దొంగ అరెస్టు

**1.20 లక్షల నగదు, బైక్ స్వాధీనం**

**వివరాలు వెల్లడించిన వన్టౌన్ సిఐ నాగభూషణరావు**

**మిర్యాలగూడ,అక్టోబర్ 3, ప్రభాతవార్త:**



మిర్యాలగూడ పట్టణంలోని ఈదులగూడ చౌరస్తా మంజీరాబార్ లో జరిగిన చోరీ కేసును రెండు రోజుల్లోనే వన్టౌన్ పోలీసులు చాకచక్యంగా ఛేదించి శబాష్ అనిపించుకున్నారు. శనివారం వన్టౌన్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ ఎం. నాగభూషణరావు నిందితుడి వివరాలను వెల్లడించారు. మిర్యాలగూడ పట్టణం సీతారాంపురం కు చెందిన రమావత్ సైదులు పాతనేరస్తుడు. క్యాటరింగ్ పనులు చేసే అతను 2017లో స్నేహితుడు కార్తీక్ తో కలిసి ఖమ్మం పట్టణంలో బైక్ దొంగతనం చేసి పోలీసులకు దొరికిపోయాడు.జైలు నుండి విడుదలైన తరువాత హైదరాబాదు కు మకాం మార్చి పలు ప్రాంతాలలో 30కి పైగా చోరీలకు పాల్పడ్డాడు. పలికేసుల్లో చర్లపల్లి జైల్లో ఉండి, విడుదలై సొంతూరు మిర్యాలగూడ చేరుకున్నాడు.నాలుగు రోజుల క్రితం హాలియా పట్టణానికి వెళ్లి జూపిటర్ బైకును చోరీ చేసి తిరిగి మిర్యాలగూడ చేరుకొని ఈ నెల 1న, అర్ధరాత్రి మంజీరాబార్ లో దొంగతనానికి పాల్పడి కౌంటర్లో ఉన్న 1.46 లక్షల నగదు,4 మద్యం ఫుల్ బాటిల్లను చోరీ చేసుకు వెళ్ళాడు.ఈ చోరీ ని ఛాలెంజ్ గా తీసుకున్న సిఐ నాగభూషణరావు,ఎస్ ఐ వాసా ప్రవీణ్ కుమార్ లు తమ సిబ్బందితో సిసి ఫుటేజ్‌లను, ఆధునిక టెక్నాలజీని వినియోగించి నిందితుడు హుజూర్నగర్ పరిసర ప్రాంతాల్లో తిరుగుతున్నట్లు గుర్తించారు. చాకచక్యంగా నిందితుడిని అరెస్టు చేసి అతని వద్ద 1.20 లక్షల నగదు, జూపిటర్ బైక్ ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు సిఐ తెలిపారు.రెండు రోజుల్లో కేసు ఇచ్చాకచక్యంగా చేదించిన సీఐ నాగభూషణ్ రావు తో పాటు, ఎస్సై ప్రవీణ్ కుమార్, వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ డి.బిక్కునాయక్, రాజారాంనాయక్, కానిస్టేబుల్ శీలం వెంకటేశ్వర్లు, నల్లగంతుల శ్రీను,గద్దల హుస్సేన్,రమేష్,రైటర్లు వీరబాబు, నర్సింహా, ప్రసాద్ లను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రత్యేకంగా అభినందించారు.

# కారు ఢీకొని వ్యక్తి మృతి

**పెద్దవూర అక్టోబర్ 3 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని కుంకుడుచెట్టు తండాకు చెందిన వ్యక్తి నాగార్జున సాగర్ ప్రధాన రహదారి దాటుతుండగా కారు ఢీకొని మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దవూర మండలం, కుంకుడు చెట్టు తండాకు చెందిన రమావత్ సామ (62) అను అతను నడుచుకుంటూ తండాలోని ఎన్ హేచ్ 565 రోడ్డుని దాటుతున్న క్రమంలో అదే సమయంలో నాగార్జున సాగర్ వైపు నుండి హాలియా వైపు వెళ్తున్న కారు నడుపుతున్న కారు డ్రైవర్ రమేష్ అను అతను కారుని అతివేగంగా,అజాగ్రత్తగా నడుపుకుంటూ వెళ్లి సదరు రమావత్ సామాను ఢీకొట్టడం జరిగింది. దాంతో రమావత్ సామాకు తీవ్ర గాయాలు అవడంతో నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ సాయంత్రం చనిపోవడం జరిగిందని గోపాల్ రావు తెలిపారు.

## ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు ప్రక్రియలో బీఆర్ఎస్ ముఖ్య భూమిక పోషించాలి

**బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి**

అనంతగిరి అక్టోబర్ 03 ప్రభాత వార్త:



ఉమ్మడి నల్లగొండ,వరంగల్,ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు ప్రక్రియలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య భూమిక పోషించాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి అన్నారు.శనివారం అనంతగిరి మండల కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్ల నమోదును వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లో ఉన్న పట్టభద్రులను గుర్తించి వారందరినీ ఓటర్లుగా నమోదు చేయించే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని తెలిపారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టభద్రుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందని,అందుకే పట్టభద్రులు బీఆర్ఎస్ వైపే ఉన్నారని అన్నారు. ఓటర్ల నమోదులో ఏ చిన్న పొరపాటు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు నమోదయ్యేలా చూడాలని కార్యకర్తలకు సూచించారు.మండలంలోని ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ ఏజెంట్లను నియమించామని,వారు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల నమోదు చేయిస్తారని భూపాల్ రెడ్డి పేర్కొన్నారు.పట్టభద్రుల ఓటర్ల నమోదులో బీఆర్ఎస్ శ్రేణులు చురుకుగా పాల్గొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు యూనిఫాం పంపిణీ

నడిగూడెం, అక్టోబర్ 3, ప్రభాతవార్త:



ఇంటర్ విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత సదుపాయాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఎంచుకొని మంచి ఫలితాలు సాధించాలని సూర్యాపేట జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారిని సులోచన రాణి కోరారు. శనివారం నడిగూడెం కే ఎల్ ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం సరఫరా చేసిన ఉచిత యూనిఫాం లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ఇంటర్ విద్యార్థులకు ప్రభుత్వం రాత పుస్తకాలు, యూనిఫార్మ్స్, షూస్, బెల్ట్, ఐడి కార్డ్ తో పాటు బ్యాగులు పంపిణీ చేస్తుందని త్వరలో బ్రేక్ ఫాస్ట్ మధ్యాహ్న భోజనం అందించడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందన్నారు. ఈ సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. క్రమం తప్పకుండా కళాశాలకు హాజరవుతూ ఇక్కడ ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డి విజయ నాయక్, అధ్యాపకులు డాక్టర్ జాన్ పాషా, కృష్ణ ,మహేష్ ,ఈశ్వర్, నాగరాజు, శ్రీనివాసరావు, డాక్టర్ కొల్లు శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, తేజశ్రీ, రజిత ,సుజాత తదితరులు పాల్గొన్నారు.

## మెనూ సక్రమంగా అమలు చేయాలి

నడిగూడెం, అక్టోబర్ 3, ప్రభాతవార్త:

విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం పాఠశాల విద్యకు అత్యధిక నిధులు కేటాయిస్తూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తుందని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మెస్ ఛార్జీలను పెంచిందన్నారు. రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు ఈ ప్రాంత పాఠశాలల్లో మౌలిక వసతులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని తెలిపారు. అనంతరం పాఠశాల పరిసరాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్ఓ వెంకటరమణ,విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయ క్షేత్రం సందర్శన

నడిగూడెం, అక్టోబర్ 3, ప్రభాతవార్త:



జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లాకు చెందిన 55 మంది రైతులు పల్నాడు జిల్లాలోని నాగిరెడ్డిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన బయో రిసోర్స్ సెంటర్ నీ శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి జి. శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించడంతో పాటు, క్షేత్రస్థాయిలో ప్రకృతి వ్యవసాయ విధానాలను పరిశీలించే అవకాశం కల్పించేందుకు ఈ క్షేత్ర సందర్శన నిర్వహించినట్లు తెలిపారు.కార్యక్రమంలో డీపీఎం అమల కుమారి , కే వి కే గడ్డిపల్లి శాస్త్రవేత్త అరిగెల కిరణ్ రైతులకు వివిధ రకాల కషాయాలు, ప్రకృతి వ్యవసాయ ద్రావణాలను తయారు చేసే విధానం వాటి వినియోగం గురించి వివరించారు. అలాగే రైతు సాధికారిక సంస్థద్వారా చేపడుతున్న వివిధ కార్యక్రమాలు, రైతులకు అందిస్తున్న సేవల గురించి అధికారులు వివరించారు.జిల్లా వ్యవసాయ అధికారి జి. శ్రీధర్ రెడ్డిఈ కార్యక్రమంలో డీపీఎం అమల కుమారి వ్యవసాయ విస్తరణ అధికారులు బి. ముత్యం, ఎం. ఉమేష్ కే వి కే గడ్డిపల్లి శాస్త్రవేత్త అరిగెల కిరణ్ తో పాటు సూర్యాపేట జిల్లాకు చెందిన 55 మంది రైతులు పాల్గొన్నారు

## వంటశాల నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

మునగాల, అక్టోబర్ 3, ప్రభాతవార్త



:మండల పరిధిలోని ఎస్ఎంపేట రెవెన్యూ శివారు లో జాతీయ రహదారి వెంట వంటశాల నిర్మాణం కోసం అక్షయపాత్ర ఫౌండేషన్ కు కేటాయించిన రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని శనివారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జిల్లా ఎస్పీ నరసింహ, కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 ,61 కోట్ల రూపాయల నిధులతో త్వరలో అక్షయపాత్ర వారి భారీ వంటశాల (కిచెన్ షెడ్) నిర్మాణానికి మండల పరిధిలోని ఎస్ఎంపేట రెవెన్యూ పరిధిలోని రెండు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని వారికి చట్టపరంగా అప్పగించేందుకుప్రతిపాదనలు సిద్ధం చేసినట్టు తెలిపారు.అట్టి స్థలంలో పూర్తిస్థాయిలో పిచ్చి మొక్కల్ని తొలగించి సిద్ధం చేశామని, ఇట్టి స్థలాన్ని వారికి అప్పగించడం జరుగుతుందని తెలిపారు, త్వరలోనే ఇట్టి ప్రభుత్వ భూమిలో వంటశాల నిర్మాణ శంకుస్థాపన పనులు ప్రారంభించ నున్నట్లు తెలిపారు. వారి వెంట మునగాల తహసీల్దార్ సరిఅధికారులు తదితరులు పాల్గొన్నారు.




## టీఎస్ యుటిఎఫ్ కుటుంబ సంక్షేమనిధి చెక్కు పంపిణీ

మునగాల, అక్టోబర్ 3, ప్రభాతవార్త



:మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల నందు పిజిటి ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిగావిధులు నిర్వహిస్తు, ఇటీవల మరణించిన టీఎస్ యుటిఎఫ్ జిల్లా బాధ్యులు కొండేటి సైదులు కుటుంబాని కి టీఎస్ యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ నిధి నుండి 6 లక్షల రూపాయల చెక్కునిశనివారం పాఠశాలలో నిర్వహించిన సైదులు సంతాప సభలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి చేతుల మీదుగా సైదులు సతీమణి నాగలక్ష్మి మ్మకి అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రతిష్టాత్మకంగా మూడు సంవత్సరాల క్రితం ప్రవేశపెట్టిన కుటుంబ సంక్షేమ నిధి పథకం ఒక్కరి కోసం అందరం అందరికోసం ప్రతి ఒక్కరం నినాదంతో ఇప్పటి వరకు 65 మంది పైగా చనిపోయిన ఉపాధ్యాయుల కుటుంబాలకు 6 లక్షలు చొప్పున సుమారు 4కోట్ల2లక్షల రూపాయలు ఉపాధ్యాయుల నుంచి సమీకరించి అందించడం జరిగిందని అన్నారు . సంపాదించే కుటుంబ పెద్ద చనిపోయినప్పుడు ఆ కుటుంబాన్ని ఆదుకోవాలనే మానవతా దృక్పథంతో ఈ పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని, భారతదేశంలో ఏ ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘం కూడా ఇంత మంచి పథకాన్ని ప్రారంభించి అమలు చేయడం లేదనీ, అది కేవలం టీఎస్ యుటిఎఫ్ కే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుటుంబ సంక్షేమ నిధి చైర్మన్ ఎం రాజశేఖర్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి చెన్నయ్య, రాష్ట్ర వైస్ చైర్మన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు కొండయ్య, రాష్ట్ర కార్యదర్శి పి. వెంకటేశం, జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి వెంకటయ్య, సూర్యాపేట, నల్లగొండ జిల్లాల కన్వీనర్లు రమేశ్, నరసింహ మునగాల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వీరబాబు, కరివీరల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరి,జిల్లా కార్యదర్శిలు నాగేశ్వరరావు, లాలూ, రమేష్,పాండురంగ చారి జనార్ధన్, మండలబాధ్యులు సత్తార్, శ్రీనివాస్, మైసయ్య, సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బానోతు నాగు ఆరోపణలను తీవ్రంగా ఖండించిన దరూరి యోగానందాచార్యులు

**తన భూమిపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్**

జాజిరెడ్డిగూడెం, అక్టోబర్ 3 (ప్రభాత వార్త):

సెప్టెంబర్ 28న మెడిబావి తండాకు చెందిన రైతు బానోతు నాగు పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్ రెడ్డితో కలిసి తనపై, తన కుటుంబ సభ్యులపై చేసిన ఆరోపణలు నిరాధారమైనవని దరూరి యోగానందాచార్యులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2008లో నల్లు లీల, ఆమె భర్త రవీందర్ రెడ్డి వద్ద నుంచి 14.13 ఎకరాల భూమిని కొనుగోలు చేసేందుకు మందడి పూర్ణచందర్ రెడ్డి మధ్యవర్తిత్వంతో డబ్బులు చెల్లించినట్లు తెలిపారు. నల్లు లీల నుంచి 10.31 ఎకరాలు, లష్కర్, కిషన్‌ల నుంచి 3.21 ఎకరాలు తన భార్యకు, తన బావమరిది మాలికంటి గిరిప్రసాద్‌కు రిజిస్ట్రేషన్ చేసినట్లు వివరించారు. అప్పటి నుంచి ఆ భూమి తమ ఆధీనంలోనే ఉందని, రైతుల సమక్షంలోనే భూమిని సాగు చేయిస్తున్నామని తెలిపారు.రాజకీయ కక్షతో తన ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగా తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని యోగానందాచార్యులు ఆరోపించారు. కొమ్మాల రెవెన్యూ పరిధిలోని తన భూమికి సంబంధించి సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.కృష్ణమూర్తి, సహచర రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పెద్దవూర మండల
# వార్డ్ మెంబర్ల ఫోరం కమిటీ ఎన్నిక

**పెద్దవూర అక్టోబర్ 3 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర వార్డ్ మెంబర్ల ఫోరం ఆధ్వర్యంలో పెద్దవూర మండల వార్డ్ మెంబర్ల సమావేశం రాష్ట్ర కోఆర్డినేటర్ పోగుల నాగార్జున్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.. ఈ సమావేశంలో వార్డ్ మెంబర్లు ఎదుర్కొంటున్న సమస్యలు, వార్డ్ మెంబర్ల హక్కులు, ఆత్మగౌరవం, అలాగే వార్డ్ మెంబర్ల ఐక్యతపై విస్తృతంగా చర్చించారు. వార్డ్ మెంబర్ల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ముందుకు సాగాలని సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గగగాని రమేష్, రాష్ట్ర లీగల్ అడ్వైజర్ రవికుమార్ పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షురాలు నాగవెల్లి జ్యోతి ఆదేశాల మేరకు పెద్దవూర మండల వార్డ్ మెంబర్ల ఫోరం మండల కమిటీని ప్రకటించడం జరిగింది. పెద్దవూర మండల కమిటి మండల గౌరవ సలహాదారుడు: కర్నాటి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు: బొడ్డు వెంకట్, వర్కింగ్ ప్రెసిడెంట్: బుడిగపాక సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శులు: చందా శివకృష్ణారెడ్డి,, దొరపల్లి నరేష్, ఉపాధ్యక్షులు: చోడోజు రాజయ్య చారి, రమావత్ నగేష్, కట్టబోయిన శంకర్, ఆడెపు సైదులు, నడ్డి సాంబయ్య, సహాయ కార్యదర్శులు: రామ శ్రీనివాస్, నడ్డి నగేష్, జక్కల



శివ, వీరబోయిన నాగయ్య, అధికార ప్రతినిధి: పున్ రెడ్డి రవీందర్ రెడ్డి, మహిళా విభాగం....మహిళా అధ్యక్షురాలు: వీరబోయిన శ్యామిని, మహిళా ప్రధాన కార్యదర్శులు: ఊర రమణ, బొడ్డుపల్లి సంధ్యారాణి, యూత్ విభాగం... యూత్ అధ్యక్షుడు: రమావత్ నందు యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్: బొడ్డుపల్లి విష్ణు, యూత్ ప్రధాన కార్యదర్శులు: మెండే శంకరయ్య, పిట్టల కోటేష్, ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పెద్దవూర మండల కమిటీ సభ్యులకు రాష్ట్ర నాయకులు అభినందనలు తెలిపారు. మండలంలోని ప్రతి వార్డ్ మెంబర్‌ను కలుపుకొని, వార్డ్ మెంబర్ల సమస్యలపై పోరాడాలని అన్నారు.

# జాతీయస్థాయి పారా క్రికెట్ జట్టుకు వస్రాం నాయక్ ఎంపిక

**త్రిపురారం, అక్టోబర్ 3. ప్రభాతవార్త:**

జాతీయస్థాయి పారా క్రికెట్ లీగ్ లో మండలంలోని మాటూరు గ్రామానికి చెందిన ధనావత్ వస్రాం నాయక్ రేడియట్ వరల్డ్ పారాలీగ్ 2026 రాజస్థాన్ స్ట్రైకేర్స్ జట్టుకు ఎంపికైనట్లు గ్రామస్తులు తెలిపారు. శనివారం వారు స్థానికంగా మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా తమకున్న క్రికెట్ క్రీడా నైపుణ్యాన్ని మెరుగుపరుచుకుంటూ పారాక్రికెట్ లో కొనసాగుతూ గత ఏడాదిలో అంతర్జాతీయ స్థాయిలో నేపాల్, శ్రీలంకలో రాష్ట్రం తరఫున ఆడిన ఆయన జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయి, తద్వారా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన వివిధ టోర్నమెంట్ లో పాల్గొని తమ ప్రతిభను చాటి నందున ఆయన సామర్థ్యాన్ని గుర్తించిన దివ్యంగుల క్రికెట్ కంట్రోల్ బోర్డ్ ఆఫ్ ఇండియా రేడియంట్ వరల్డ్ పారా క్రికెట్ లీడ్ లో ఆడే అవకాశం



కల్పించినట్లు తెలిపారు. ప్రస్తుతం రాజస్థాన్ స్ట్రైకే ర్స్ జట్టు కు ఆల్రౌండర్ గా ఎంపికై ఈనెల 6 నుండి 11 వరకు ఆగ్రాలో ని జేపీ స్పోర్ట్స్ గ్రౌండ్ లో నిర్వహించనున్న భారత్ శ్రీలంక నేపాల్ యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ ఎమిరేట్స్ దేశాలకు చెందిన బారా క్రికెటర్లు పాల్గొని టోర్నమెంటులో ఆడనున్నట్లు తెలిపారు. గతంలో జిల్లా జట్టుకు కెప్టెన్ గా వ్యవహరిస్తూ తన నాయకత్వంలో జట్టును 5సార్లు విజేతగా మూడుసార్లు రన్నర్ ఆఫ్ గా నిలిపారన్నారు. జాతీయస్థాయిలో స్ట్రైకేర్స్ తరఫున బరిలోకి దిగడం గ్రామస్తులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ తమ గ్రామానికి జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చినందుకు సర్పంచ్ దానావత్ వెంకట్రాం నాయక్, సామాజి కవేత్త కలకొండ శివశంకర్ మల్లయ్య, కలకొండ శివలు అభినందనలు తెలిపారు.

# గ్రాడ్యుయేషన్లను గుర్తించి వారిచే ఓటు నమోదు చేయించాలి : మాజీ ఎమ్మెల్యే భగత్

**హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 3:**



గ్రామాల వారిగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామంలో ఉన్న గ్రాడ్యుయేషన్లను గుర్తించి వారిచే ఓటు నమోదు చేయించాలని సాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శనివారం హాలియాలోని తన నివాసంలో నియోజకవర్గ గ్రాడ్యుయేట్ ఎన్నికల సన్నాక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో నియోజకవర్గంలో 12,000 మంది గ్రాడ్యుయేట్ ఓటర్స్ ఉన్నారని, ఈసారి గ్రాడ్యుయేట్ ఓటర్లు పెరిగే అవకాశం ఉందన్నారు. గత శాసనసభ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీనీ కూడా ప్రభుత్వం నెరవేర్చలేదని జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా విద్యార్థి యువతను నిరుద్యోగులను ప్రభుత్వం మోసం చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ తీరుపై పట్టబద్రులు ఆగ్రహంగా ఉన్నారని, గ్రామాల వారీగా ఉన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు పట్టభద్రులను కలిసి ఓటర్లుగా నమోదు చేయించాలని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు సమన్వయంతో కలిసి పనిచేస్తే త్వరలో జరిగే నల్లగొండ, వరంగల్, ఖమ్మం, నియోజకవర్గం గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బి ఆర్ఎస్ పార్టీ గెలవడం ఖాయం అన్నారు. కార్యక్రమంలో మాజీ ట్రై కార్ చైర్మన్ కూరాకుల వెంకటేశ్వర్లు, వడ్డే సతీష్ రెడ్డి, వర్ర వెంకటరెడ్డి, జటావత్ రవి నాయక్, కడమంచి శీను, మల్లికార్జున్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత మహిళ మాధవిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం: కెవిపిఎస్

**హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 3:**

నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం పీ.కే. మల్లెపల్లి గ్రామంలో గ్రామ సభ సందర్భంగా దళిత మహిళ వీఓఏ గనిపల్లి మాధవిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కె.వి.పి.ఎస్.)జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను అన్నారు. శనివారం హాలియాలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గ్రామసభ సందర్భంగా గనిపల్లి మాధవిని అసభ్య పదజాలంతో దూషిస్తూ దాడికి పాల్పడిన ఘటన అత్యంత ఆందోళనకరమని అన్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో కూడా వెలుగులోకి వచ్చిందని, దళిత మహిళపై బహిరంగంగా దాడిచేయడం ప్రజాస్వామ్య సమాజంలో ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని పేర్కొన్నారు. గ్రామసభలు ప్రజాస్వామ్యబద్ధంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాల్సి ఉండగా, ఒక మహిళను



కులపరంగా అవమానించడం, అసభ్య పదజాలంతో దూషించడం, దాడికి పాల్పడటం తీవ్రంగా ఖండించాల్సి న విషయమన్నారు. బాధితురాలికి న్యాయం జరిగేలా అధికారులు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంతో పాటు వర్తించే ఇతర చట్టాల కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత దళిత మహిళకు తక్షణ రక్షణ కల్పించడంతో పాటు, ఆమెకు న్యాయం జరిగేలా పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కొండేటి నరేష్, కొండేటి చింటూ, కొండేటి సైదయ్య, పాల్గొన్నారు.

## వార్డు మెంబర్ల మండల ఉపాధ్యక్షులు సాంబయ్య కు ఘన సన్మానం

**పెద్దవూర అక్టోబర్ 3 ప్రభాతవార్త**

మండల నూతన వార్డు నెంబర్ల ఫోరమ్ మండల ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన తుంగతుర్తి గ్రామానికి చెందిననడ్డి చిన్న సాంబయ్య యాదవ్ను తుంగతుర్తి గ్రామ సర్పంచ్, మెండె ముత్యాలు, ఉప సర్పంచ్ నక్కల నాగమ్మ మట్టారెడ్డి, వార్డు సభ్యులు ఇరుమాది సరిత



నర్సి రెడ్డి, జూపల్లి నిరోష కొటేష్, బుర్రి నాగలక్ష్మి మధు, శ్రీనివాస్‌రెడ్డి సత్య నారాయణ రెడ్డి మల్లయ్య మధు కిరణ్ రామకృష్ణ సాలయ్య వెంకన్నగ్రామ పెద్దలు యువకులు, పార్టీ కార్యకర్తలు ఘనంగా సన్మానించారు.

# నాగార్జునసాగర్ వార్త



# కాంట్రాక్ట్ ద్వారా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

**హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 3:**



ఆర్థిక స్థోమత తక్కువగా ఉన్న లబ్ధిదారులకు కూడా ఇబ్బంది లేకుండా, తక్కువ వ్యయంతో నాణ్యమైన ఇల్లు నిర్మించుకునే విధంగా అవసరమైన సూచనలు, నిర్మాణ పద్ధతులను హాలియా మున్సిపాలిటీ కౌన్సిలర్లు చెరుపల్లి ముత్యాలు, బొంగరాల యేసు రాజు లు శనివారం పార్వతీపురంలో నిర్మించిన ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి సహకారంతో ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకుని అర్హులైన ప్రతి పేద కుటుంబం ఇందిరమ్మ గృహాన్ని నిర్మించుకుని సొంతింటి కలను సాకారం చేసుకోవాలన్నదే లక్ష్యంగా ముందుకు పోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు అయితే గోని శ్రీరాములు గౌడ్, తక్కెళ్ళపల్లి నిర్మల కుమారి, జానీ బేగం కాంట్రాక్టర్ వెంకటేశ్వర్లు, తదితరులున్నారు.

# ఆర్య వైశ్యులకు భరోసా

**హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 3:**



ఆర్య వైశ్యులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న నేను ఉన్న అంటూ అన్ని రకాలుగా ఆదుకుంటానని అనుముల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుల పోలా సైదులు తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవల నల్గొండలో మరణించిన ఆర్యవైశ్యులు నీలా శివయ్య కుటుంబానికి 30 వేల రూపాయలను, ఆంధ్ర నుంచి వలస వచ్చి హాలియాలో భక్షాలు అమ్ముతున్న వెంకటాచలం భార్యకు కాలు ఆపరేషన్ కొరకు 12 వేల రూపాయలను, క్యాన్సర్ తో బాధపడుతున్న ఆర్యవైశ్యులు తేలప్రోలు యాదయ్యకి పదివేల రూపాయలను అనుముల మండలం అధ్యక్షులు పోలా సైదులు, హాలియా పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు మంచుకొండ ప్రభాకర్, మండల ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు బచ్చు వెంకన్న, పట్టణ ఆర్యవైశ్య సంఘం యువజన అధ్యక్షులు బచ్చు సతీష్ చేతుల మీదుగా వారికి అందజేశారు. కార్యక్రమంలో రైస్ మిల్లు అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి, నల్గొండ జిల్లా ఆర్యవైశ్య సంఘ ఉపాధ్యక్షులు చీదల్ల లింగయ్య, హాలియా క్లబ్ అధ్యక్షులు పొట్టుముత్తు వెంకటేష్, ఊరే వేణు, పోలా శ్రీనివాసులు, కిరాణా అసోసియేషన్ అధ్యక్షులు చిట్టిప్రోలు శ్రీనివాసు, కొత్త ప్రసాదు, మనోహర్, చీదల్ల రాంబాబు, హాకీ నాగరాజు, కొండూరు గణేష్, సముద్రాల శీను, కొండూరు శోభన్ బాబు, కె సంతోష్, తేలప్రోలు ఉదయ్, ప్రభాకర్, వినోదు, పోలిశెట్టి మహేష్, గందే మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జీని కలిసిన బీజేపీ నాయకులు

**చిట్యాల రూరల్, అక్టోబర్ 3, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర సంఘటన మంత్రిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మధుకర్ జీ శనివారం మొదటిసారి రాష్ట్ర కార్యాలయానికి వెళ్తూ మార్గ మధ్యంలో చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ శివారులోని విలేజ్ ఆర్గానిక్ హోటల్ వద్ద కొద్దిసేపు ఆగారు. ఈమేరకు పార్టీ మండల అధ్యక్షుడు పీక వెంకన్న, పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్‌గౌడ్ పార్టీ శ్రేణులతో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలుకప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన బాధ్యతల్లో విజయవంతంగా పనిచేయాలని, పార్టీ బలోపేతానికి, సంస్థాగతంగా మరింత సమర్థవంతంగా పనిచేసేందుకు మధుకర్ జీ నాయకత్వం దోహదపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నకిరేకంటి



మొగులయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు మైల నరసింహ, జిల్లా కౌన్సిల్ సభ్యుడు కూరెళ్ల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె వెంకన్న, జయారపు రామకృష్ణ, మండల మాజీ అధ్యక్షుడు పొట్లపల్లి నరసింహగౌడ్, మండల ప్రధాన కార్యదర్శులు గరిశె నరేష్, పున్న విష్ణు, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి రుద్రవరం లింగస్వామి, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు మాస శ్రీనివాస్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గంజి గోవర్ధన్, నాయకులు వరికుప్పల నరసింహ, నీల నర్సింహ, పెద్దకాపర్తి బూత్ అధ్యక్షులు మోర ధనుంజయ, ఈరటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా మహా రుద్రాభిషేకం

**అక్టోబర్ 8న శివపార్వతుల మాస కళ్యాణం**

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 03, ప్రభాతవార్త :**

నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం గోపాలాయపల్లి గ్రామంలో కొండపైన కొలువైన ప్రసిద్ధ హరిహర క్షేత్రం శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థాన ప్రాంగణంలోని శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఆధ్యాత్మికశోభ సంతరించుకుంది. ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో మహా రుద్రాభిషేకం, రుద్ర హోమంను భక్తుల హర నామస్మరణల మధ్య వేదమంత్రోచ్ఛరణలతో నిర్వహించారు. ఉదయం 10:30 గంటలకు స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ మహా రుద్రాభిషేకం శాస్త్రోక్తంగా ప్రారంభమైంది. అర్చకుల వేదమంత్రోచ్చారణల మధ్య భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం మధ్యాహ్నం 12:30 గంటలకు రుద్ర హోమము, పూర్ణాహుతి కార్యక్రమాలను వేద పండితులు శాస్త్రబద్ధంగా పూర్తి చేశారు. ఈ పూజల్లో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాద వితరణ గావించారు.





**అక్టోబర్ 8న శివపార్వతుల మాస కళ్యాణం:** ఆలయంలో తదుపరి విశేష ఉత్సవంగా రానున్న గురువారం 08 మాస శివరాత్రిని పురస్కరించుకొని ఉదయం 10:30 నిమిషాలకు శివపార్వతుల మాస కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. భక్తజనులు ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని తరించాలని కోరారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లను దేవస్థాన వ్యవస్థాపక చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి రాజేశ్వరిదేవి , ఆలయ కార్య నిర్వాహణాధికారి రుద్ర వెంకటేశం పర్యవేక్షిస్తున్నారు. మరిన్ని వివరాలు లేదా పూజా విశేషాల కొరకు ముందస్తుగా 9849122842, 9618507277, 9849177799 నెంబర్ల పై సంప్రదించాలని ఆలయ అధికారులు కోరారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త దంపతులు, కార్య నిర్వాహణ అధికారి, వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్‌పేట్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**ఒకరు మృతి, ఇద్దరికి గాయాలు**

**చౌటుప్పల్, అక్టోబర్ 3 ప్రభాతవార్త :**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం తూప్రాంపేట గ్రామ శివారులో విజయవాడ హైదరాబాద్ ప్రధాన జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతిచెందగా, మరో ఇద్దరు వ్యక్తులు తీవ్ర గాయాలకు గురయ్యారు. చౌటుప్పల్ సిఐ జి.మన్మధ కుమార్ తెలిపిన ప్రమాద సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. నల్లగొండ జిల్లా, నకిరేకల్ మండలం, వల్లభాపురం గ్రామానికి చెందిన కాడింగు యాదగిరి(26) తన స్నేహితులు రాచకొండ గణేష్(28), కొరివి జగదీష్ (27) లతో కలిసి చేపల వ్యాపారం నిమిత్తం టి ఎస్05యు ఎఫ్ 7327 నంబర్ గల కారులో ఖమ్మం నుండి హైదరాబాద్ వైపు వస్తున్నారు. కారును జగదీష్ నడుపుతున్నాడు. శనివారం తెల్లవారు జామున సుమారు 03:00 గంటల సమయంలో తూప్రాన్‌పేట్ వద్ద రంగమ్మ గారి కిచెన్ హోటల్ ఎదురుగా వారి ముందు వెళ్తున్న టి ఎస్ 06 యు బి6008 నంబర్ గల డిసిఎం వాహనం డ్రైవర్ తాళ్ల నిరంజన్







అతివేగంగా, అజాగ్రత్త గా డ్రైవింగ్ చేస్తూ ఎటువంటి సిగ్నల్ ఇవ్వకుండా అకస్మాత్తుగా ఎడమ వైపు నుండి కుడి వైపుకు మళ్లడంతో, వెనుక వస్తున్న కారు డిసిఎం వెనుక భాగాన్ని ఢీకొట్టింది. ప్రమాదంలో యాదగిరి, జగదీష్, గణేష్‌లకు తీవ్ర గాయాలు కావడంతో 108 అంబులెన్స్ ద్వారా హయత్‌నగర్‌లోని సన్ రైస్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ యాదగిరి ఉదయం 07:08 గంటలకు మృతి చెందాడు. మిగిలిన ఇద్దరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మృతుడి తండ్రి కడింగు ఉప్పలయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## వట్టిమర్తి గౌడ సంఘం భవనానికి రూ.5 లక్షలు

**చిట్యాల రూరల్, అక్టోబర్ 3, ప్రభాతవార్త:**



చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామ గౌడ సంఘం భవన నిర్మాణానికి తన నిధుల నుంచి రూ.5 లక్షలు మంజూరు చేసినట్లు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. శనివారం వట్టిమర్తి గ్రామానికి విచ్చేసిన ఆయన గౌడ సంఘం పెద్దలకు రూ.5 లక్షల నిధులకు సంబంధించిన అనుమతి పత్రాన్ని ఆయన అందజేసి మాట్లాడారు. గౌడ సోదరులకు శాశ్వత భవనం ఉండాలనే ఉద్దేశంతో ఈ నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. గౌడ సంఘం అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, భవన నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని సూచించారు. గ్రామంలో గౌడ సంఘం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు గౌడ సంఘం పెద్దలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పెద్దలు, గ్రామ ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించి.. ఆర్థిక సాయం అందజేసి

**కేతేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 03,**



కేతేపల్లి మండలంలోని కొర్లపాడు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన ఎడ్ల సైదులు ఇటీవల మృతి చెందారు. శనివారం కుటుంబ సభ్యులు మృతుడి నివాసంలో నిర్వహించిన దశదిన కర్మ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ హాజరై సైదులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి అండగా నిలిచేందుకు తనవంతుగా రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్‌రెడ్డి, బీరోలు ఉపేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కమ్మరి నాగయ్య, కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు బయ్య అంజయ్య యాదవ్, ఎడ్ల లింగయ్య, సుజాత, ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.




## విశ్వబ్రాహ్మణ కార్పెంటర్ సంఘం అధ్యక్షుడిగా పసునూరి నరేంద్రచారి

**కొండమల్లేపల్లి, అక్టోబర్ 3, ప్రభాతవార్త:**



కొండమల్లేపల్లి మండల విశ్వబ్రాహ్మణ కార్పెంటర్ సంఘం అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో పసునూరి నరేంద్రచారి ఘనవిజయం సాధించారు. అలాగే సంఘం ప్రధాన కార్యదర్శిగా పోలోజు మల్లేష్‌చారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కొండమల్లేపల్లి మండలంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద శనివారం సంఘం ఎన్నికలు నిర్వహించారు. జిల్లా మనమయ సంఘం ఉపాధ్యక్షులు సొనగంటి గోవర్ధన చారి, అధ్యక్షులు సల్లోజు శ్రీనివాస చారి, ఐఎన్‌టియుసి జిల్లా కార్యదర్శి నారోజు సైదాచారి, గౌరవ అధ్యక్షులు కర్నెకంటి జంగాచారి, మాజీ అధ్యక్షులు పసునూరి శేఖర్ చారి, చెన్నయ్య చారిల ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా సంఘం సభ్యులు నూతన అధ్యక్షుడిగా పసునూరి నరేంద్ర చారిని, ప్రధాన కార్యదర్శిగా పోలోజు మల్లేష్ చారిని ఘనంగా సన్మానించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను సంఘం సభ్యులు అభినందించారు. సంఘం అభివృద్ధికి, కార్పెంటర్ వృత్తిదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

**నాంపల్లి, అక్టోబర్ 3, ప్రభాతవార్త:**



నాంపల్లి మండలం దామెర ప్రాథమికోన్నత పాఠశాల ప్రభుత్వ ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్త గురిజ మహేష్ ఆధ్వర్యంలో ఎక్రా మైల్ ఫౌండేషన్ స్థాపకులు మండ నాగమోహన్ సహకారంతో విద్యార్థులకు రాత పుస్తకాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థుల చదువుల కోసం స్వచ్ఛంద సంస్థలు సహకారం అందించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని ఉపయోగించుకుని మంచిగా చదువుకొని భవిష్యత్తులో మంచి ఉద్యోగం సాధించి తమ తల్లిదండ్రులను, కుటుంబాన్ని బాగా చూసుకోవాలని సమాజంలో కష్టాలలో ఉన్నవారికి వీలైన సహాయం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందా రాజశేఖరం, ఉపాధ్యాయులు యాదయ్య, వెంకటరమణ, హిమామ్, శ్రీహరి, మహేష్, ఉజ్వల, శ్రవణ్, శిరీష, రవి, సాజిదా బేగం, సౌజన్య, శివరాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ

**చిట్యాల, అక్టోబర్ 3, ప్రభాతవార్త:**



స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాహుల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. టీకాల కార్యక్రమ అమలును పరిశీలించి, సంబంధిత రికార్డులను తనిఖీ చేశారు. టీకాల కార్యక్రమ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని సిబ్బందికి సూచించారు. నల్లగొండ డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ నాగేష్, హెచ్ఈఓ అంజయ్యగౌడ్ తదితరులు ఉన్నారు.

# పేదల కంటి వెలుగుకు ఉద్దీపన ఫౌండేషన్ అండ

-కంటి సమస్యలకు ఉచిత పరీక్షలు..ఆపరేషన్లకూ ఏర్పాట్లు

- నార్కటపల్లి, ఎల్లారెడ్డిగూడెం, బ్రాహ్మణవెల్లం లలో ఉచితకంటి వైద్య సేవలు

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 03, ప్రభాతవార్త:**





పేద ప్రజలకు ఉచితంగా కంటి వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో నకిరేకల్ శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వ విప్ వేముల వీరేశం మానస పుత్రిక అయినటువంటి ఉద్దీపన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా నార్కటపల్లి, ఎల్లారెడ్డిగూడెం గ్రామాల్లో కళ్లజోళ్ల పంపిణీ చేయగా, బ్రాహ్మణవెల్లంల గ్రామంలో ఎమ్మెల్యే వేముల వీరేశం సొంత నిధులతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. సర్వేంద్రియానాం నయనం ప్రధానం అనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన శిబిరాల్లో ప్రజలకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి కళ్లద్దాలు, మందులు అందిస్తున్నారు. కంటి శస్త్రచికిత్స అవసరమైన వారిని గుర్తించి హైదరాబాద్‌కు పంపించి ఉచితంగా ఆపరేషన్లు చేయించే ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా వేముల వీరేశం మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే తన ప్రధాన లక్ష్యమని, పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను ఉచితంగా అందించడమే తన సంకల్పమని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఇలాంటి వైద్య శిబిరాలను కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమాల్లో మండల తహసీల్దార్ వేణు గోపాలరావు, ఎంపీడీఓ ఉమేష్, మండల పంచాయతీ అధికారి సుధాకర్, ఆయా గ్రామాల సర్పంచులు జేరిపోతుల భరత్, ఎల్లెందుల లింగస్వామి (కిట్టు), చిరుమర్తి ధర్మయ్య, నేతగాని కృష్ణ, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ ఎంపవర్‌మెంట్ ఫెస్ట్ 2026 పోస్టర్ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 03, ప్రభాతవార్త:**

యువతకు దిశా నిర్దేశం చేస్తూ, వారిని అన్ని రంగాల్లో సాధికారత వైపు నడిపించేందుకు యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ లో అక్టోబర్ 18న యూత్ ఎంపవర్‌మెంట్ ఫెస్ట్ 2026 నిర్వహించనున్నారు. పసలా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరగనున్న ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్లను నకిరేకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ వేముల వీరేశం శనివారం తమ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పసలా ఫౌండేషన్ ప్రతినిధులు ఫాదర్ జూలియన్, పీఆర్ డైరెక్టర్ స్పోక్స్ పర్సన్ చిలువేరు శంకర్, రీజినల్ మేనేజర్ పసలా విజయానంద్ ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిశారు. యువతలో విద్య, నైపుణ్యాభివృద్ధి (స్కిల్ డెవలప్‌మెంట్), కెరీర్ మార్గదర్శకత్వం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే లక్ష్యంగా ఈ ఫెస్ట్ నిర్వహిస్తున్నట్లు వారు ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం అక్టోబర్ 18న జరిగే ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరు కావాలని వేముల వీరేశంను ఆహ్వానించారు.



**యువత అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట:**

పోస్టర్ ఆవిష్కరణ అనంతరం ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా యువత తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు, నైపుణ్య శిక్షణ కల్పించడంలో అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. సమాజ శ్రేయస్సు కోసం, యువత భవిష్యత్తు కోసం పసలా ఫౌండేషన్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని ఆయన కొనియాడారు.

## పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్‌రెడ్డి

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 03, ప్రభాతవార్త :**



పత్రికా రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికత వినియోగం, దాని ప్రభావాలపై అవగాహన సదస్సులో పాల్గొనేందుకు నల్లగొండ వెళ్తున్న తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి కి నార్కట్‌పల్లిలో ఘన స్వాగతం లభించింది. హైవేపై గల వివేరా హోటల్ వద్ద నార్కట్‌పల్లి మండల మీడియా మిత్రులు ఆయనను కలిసి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా స్థానిక పాత్రికేయులు ప్రెస్‌అకాడమీ చైర్మన్‌కు క్షేత్రస్థాయిలో విలేకరులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్ల జారీతో పాటు ఇతర దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని, తగిన చర్యలు చేపట్టేలా చూడాలని కోరారు. విలేకరుల సమస్యలపై చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. పాత్రికేయుల సంక్షేమానికి తమ వంతు పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని విలేకరులకు స్పష్టం చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిస్టులు సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో నార్కట్‌పల్లి మండలానికి చెందిన పలువురు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, పాత్రికేయులు భాషట్టి శ్రీనివాస్, దేవర్శెట్టి నారాయణ, ప్రజ్ఞాపురం కృష్ణ, శివ శంకర్, బండారు రాంబాబు, దుబ్బాక నరేష్, కన్నబోయిన నరసింహ, పల్లె తిరుమల్, రాధారపు రమేష్, వెంకట్‌రెడ్డి, శిరిశెట్టి సంతోష్ పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులకు దుస్తులపంపిణీ

**కట్టంగూర్, అక్టోబర్ 3, ప్రభాతవార్త:**



వృద్ధాప్య దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో లయన్ గుడిపాటి శివప్రసాద్ పద్మ దంపతుల ఆర్థిక సహకారంతో శనివారం గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు ఉచితంగా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచి ముక్కాముల శ్యామల శేఖర్ మాట్లాడుతూ గ్రామాన్ని సుందరంగా, పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు అనితరసాధ్యమని కొనియాడారు. ఎండ, వానలను సైతం లెక్కచేయకుండా ప్రజల ఆరోగ్యం, శోధనపరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న కార్మికులను గౌరవించుకోవడం సమాజంలోని ప్రతి ఒక్కరి ప్రాథమిక బాధ్యత అని పేర్కొన్నారు. వృద్ధాప్య దినోత్సవం నాడు కార్మికుల సేవలను గుర్తించి వారికి దుస్తులు పంపిణీ చేయడంపై లయన్స్ క్లబ్ ప్రతినిధులను, దాతలను వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సేవా కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అడ్వైజర్ లయన్ రెడ్డిపల్లి సాగర్, ప్రధాన కార్యదర్శి మంగదుడ్ల శ్రీనివాస్, కోశాధికారి కల్లూరి వెంకటేశ్వర్లు, వైస్ ప్రెసిడెంట్ వినోద్ కుమార్, నాయకులు బొడ్డుపల్లి వెంకన్న, చిట్టిప్రోలు రామకృష్ణ, సోమేశ్, జెల్లా అశోక్, మన్నెం అంజయ్య, పలువురు క్లబ్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.




## దసరా నవరాత్రి ఉత్సవాల కరపత్రాన్నీ ఆవిష్కరించిన ఏం ఎల్ ఎ వేముల వీరేశం

**చిట్యాల, అక్టోబర్ 3, ప్రభాతవార్త :**



స్థానిక కనకదుర్గ దేవాలయంలో నిర్వహించే దసరా నవరాత్రి ఉత్సవాల కరపత్రాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించారు. ఉత్సవాలకు హాజరు కావలసిందిగా ఎమ్మెల్యే దంపతులను దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు ఆహ్వానించారు. ఎమ్మెల్యే దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకుడు దౌలతాబాద్ వాసుదేవ శర్మ, డైరెక్టర్లు బుద్ధ విమల కృష్ణమూర్తి, గంజి వెంకటేశం, బెలిదే సత్యనారాయణ, జిట్టా సాయిలు, కుమ్మరి దేవి, రుద్రరపు లింగస్వామి తదితరులు ఉన్నారు.

## నల్లగొండ జిల్లా కబడ్డీ జట్టుకు ఎంపికైన చిట్యాల విద్యార్థినులు

**చిట్యాల, అక్టోబర్ 3, ప్రభాతవార్త:**



అండర్-14 బాలికల కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబరిచిన చిట్యాల ఠాగూర్ విద్యాలయం విద్యార్థినులు పి. ఐశ్వర్య, చి. అక్షర నల్లగొండ జిల్లా కబడ్డీ జట్టుకు ఎంపికయ్యారు. జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా జట్టులో స్థానం సంపాదించడం పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థినులు ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించలని ఆకాక్షించారు. ఈ సందర్భంగా విద్యాలయం కరస్పాండెంట్ పెద్ది నరేందర్, పీఈటీ లింగ స్వామితో పాటు ఉపాధ్యాయ బృందం పి. ఐశ్వర్య, సి హెచ్ అక్షరలను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## రెడ్‌మిక్స్ ప్లాంట్ నిర్మాణం నిలిపివేయాలని వినతి

**చిట్యాల రూరల్, అక్టోబర్ 3, ప్రభాతవార్త :**



చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో నిర్మిస్తున్న రెడ్ మిక్స్ ప్లాంట్ నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరుతూ డీవైఎఫ్ఐ ఆధ్వర్యం లో గ్రామ సర్పంచ్ బొంతల చంద్రారెడ్డికి శనివారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా డీవైఎఫ్ఐ మండల ప్రధాన కార్యదర్శి కోనూరు గణేష్ మాట్లాడుతూ రెడ్‌మిక్స్ ప్లాంట్ నుంచి వెలువడే దుమ్ము, ధూళి వల్ల సమీపంలోని పంట పొలాలకు నష్టం వాటిల్లడంతో పాటు ప్రజలు శ్వాసకోశ సమస్యలకు గురయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం, పంట పొలాల పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ప్లాంట్ నిర్మాణాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు ఆరూరి ప్రణీత్, డీవైఎఫ్ఐ మండల సహాయ కార్యదర్శి గోలి సాయిరాం, మండల ఉపాధ్యక్షులు గోలి సాయికిరణ్, శివశంకర్, గుర్రం అరుణ్ పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన పనిచేసే జర్నలిజం వ్యవస్థ అవసరం : రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి

**నల్గొండ టౌన్, అక్టోబర్ 03, ప్రభాతవార్త:**





ప్రజల పక్షాన పని చేసే జర్నలిజం వ్యవస్థ అవసరమని రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాసరెడ్డి అన్నారు. జర్నలిస్టులు వృత్తి గౌరవాన్ని నిలబెట్టేలా పనిచేయాలని పిలుపునిచ్చారు .రాష్ట్రమీడియా అకాడమీ ఆధ్వర్యంలో శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,సామాజిక మాధ్యమాలపై నిర్వహించిన ఒకరోజు వర్క్‌షాప్ కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకుని మెరుగైన జర్నలిజాన్ని ప్రజలకు అందించేందుకు, అలాగే వృత్తిపరమైన నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సోషల్ మీడియా జర్నలిస్టులకు ఉపయోగపడుతుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఇందులో భాగంగానే నల్గొండ డివిజన్ పరిధిలోని జర్నలిస్టులకు ఉద్దేశించి ఒక రోజు వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే అక్టోబర్ 12న నాగార్జునసాగర్ లో కూడా నాగార్జునసాగర్ పరిసర ప్రాంతాల జర్నలిస్టులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సామాజిక మాధ్యమాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం జర్నలిజంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సోషల్ మీడియా ప్రభావం చాలా ఎక్కువగా ఉందని, దీన్ని సక్రమంగా వినియోగించు కోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ పత్రిక స్వేచ్ఛ, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా,సోషల్ మీడియా, డిజిటల్ మీడియా, విస్తృతార్థాలు, వర్కింగ్ జర్నలిస్ట్,వృత్తి పరమైన జర్నలిస్టులు తెలుసు కోవాల్సిన ప్రధాన చట్టాలు ,తదిత అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి హాజరైన శిక్షణ సహాయ కలెక్టర్ ఎన్. శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆర్టిఫిజిల్ ఇంటెలిజెన్స్ వచ్చిన తర్వాత ప్రతిపౌరుడు జర్నలిస్టులా వ్యవహరిస్తున్నారని,ఇలాంటి పరిస్థితులలో వార్తల్లో ఏదినిజం,ఏది అబద్ధమో ప్రజలకు తెలిసేలా వార్తలందించాలని, ఏ ఐ,సోషల్ మీడియా వాడకాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా ఇది జర్నలిస్టులకు ఎంతో అవసరమని అన్నారు.స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ ప్రభావంతో మంచి తోపాటు, చెడు కూడా సంభవించే అవకాశం ఉందని,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సద్వినియోగం అయ్యేలా జర్నలిస్టులు కృషి చేయాలని, రిపోర్టర్లు నిరాధార వార్తలు రాయవద్దని కోరారు. ఈ సందర్భంగా ఆర్టిఫిజిల్ ఇంటెలిజెన్స్ పై టైమ్స్ అఫ్ ఇండియా ఎడిటర్ ఇన్వెస్టిగేషన్ ఉడుముల సుధాకర్ రెడ్డి, సోషల్ మీడియాపై నరసింహస్వామి లు జర్నలిస్టులకు శిక్షణ ఇచ్చారు. నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, నల్గొండ జిల్లా సమాచార శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు, జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ ఓఎస్డి రహమాన్, పిఆర్ఓ శైలేశ్వర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## గాంధీ జయంతి రోజున దళిత మహిళపై దాడి

**మాజీ సర్పంచిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, రిమాండ్ చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకుల డిమాండ్**

**చింతపల్లి, అక్టోబర్ 3 (ప్రభాత వార్త):**

నల్గొండ జిల్లా చింతపల్లి మండలం పీకే మల్లేపల్లి గ్రామంలో గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించిన గ్రామసభ కార్యక్రమం సందర్భంగా దళిత మహిళపై దాడి జరిగిందని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆరోపించారు. గ్రామానికి చెందిన గనపల్లి మాధవిపై మాజీ సర్పంచ్ కొప్పుల అమర్‌నాథ్ గౌడ్ దాడి చేసి, జుట్టు లాగి, దుర్భాషలాడుతూ అవమానించారని వారు పేర్కొన్నారు.ఘటన విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ నాయకులు గ్రామానికి చేరుకుని బాధితురాలిని పరామర్శించారు. అనంతరం పెద్ద సంఖ్యలో చింతపల్లి పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని సబ్‌ఇన్‌స్పెక్టర్ రాంమూర్తితో మాట్లాడారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి, నిందితుడిని వెంటనే అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాలని డిమాండ్ చేశారు.ఈ ఘటనపై దేవరకొండ డీఎస్పీ గ్రామానికి చేరుకుని విచారణ చేపట్టినట్లు ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. నిందితుడి కోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి గాలిస్తున్నామని, త్వరలోనే అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తామని పోలీసులు హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు.అయితే నిందితుడికి రాజకీయ పలుకుబడి, ఆర్థిక బలం ఉన్నందున ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నించే అవకాశం ఉందని




ఎమ్మార్పీఎస్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. నిందితుడిని వెంటనే అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించకపోతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ చింతపల్లి మండల అధ్యక్షులు నల్ల ఆంజనేయులు మాదిగ, రాష్ట్ర కార్యదర్శి వింజమూరు కృష్ణ మాదిగ, ఉపాధ్యక్షులు పోలే లాలయ్య, మాసాని పవన్, కొమ్ము సైదులు, ఎర్ర రాకేష్, శ్రీను, ఆరెకంటి జగన్, సీనియర్ నాయకులు మాసాని పెద్దయ్య మాదిగ, సందె ఏసు మాదిగ, కురుమేటి వెంకటరమణ మాదిగ, ఎర్ర వెంకటయ్య మాదిగ, ఇంజమూరి రవి మాదిగ, ఆరెకంటి యాదయ్య, కురుమేటి కృష్ణయ్య మాదిగ, ఎర్ర కిరణ్ మాదిగ, ఆరెకంటి మురళి మాదిగ, ఏర్పుల డవలయ్య, ఆరెకంటి రాధాకృష్ణ, ఎలిమినేటి నరసింహ, ఊరే కొండలు తదితరులు పాల్గొన్నారు.

## చెక్ పవర్‌పై ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

**గుడిపల్లి సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి**

**పెద్ద అడిశర్లపల్లి, 03 అక్టోబర్ ప్రభాతవార్త:**

పరస్పర సహకారంతో పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయాలి చెక్ పవర్‌కు సంబంధించిన అంశంపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని మేము స్వాగతిస్తున్నాము.నిర్ణీత కాలపరిమితిలో సమస్యకు పరిష్కారం చూపే విధంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సానుకూలమైన చర్యగా భావిస్తున్నాము.ఈ సందర్భంగా ఉపసర్పంచ్ మిత్రులకు కూడా ఒక విజ్ఞప్తి చేస్తున్నాము. సర్పంచ్–ఉపసర్పంచ్‌ల మధ్య ఏర్పడే సమస్యలను కేవలం ఇద్దరు వ్యక్తుల మధ్య ఉన్న వ్యక్తిగత సమస్యగా చూడకూడదు. ఇది గ్రామ పరిపాలనతో పాటు మొత్తం పంచాయతీరాజ్ వ్యవస్థకు సంబంధించిన అంశం అని ప్రతి ఒక్కరూ ఆలోచించాలి.గ్రామ అభివృద్ధి సజావుగా కొనసాగాలంటే సర్పంచ్, ఉపసర్పంచ్ ఇద్దరూ పరస్పరం సహకరించుకోవడం




ఎంతో అవసరం. అధికారాలు, బాధ్యతలు, విధుల విషయంలో ఏవైనా భేదాభిప్రాయాలు ఉంటే వాటిని ఘర్షణకు దారితీయకుండా చట్టపరమైన విధానాల్లో, పరస్పర చర్చల ద్వారా సామరస్యంగా పరిష్కరిం చుకోవాలి. భవిష్యత్తులో ఇటువంటి సమస్యలు పునరావృతం కాకుండా సర్పంచులు, ఉప సర్పంచులు పరస్పర గౌరవంతో వ్యవహరించి గ్రామప్రజల ప్రయోజనాలను ముందుకు తీసుకెళ్లాలని కోరుతున్నాము. సర్పంచ్ – ఉప సర్పంచ్‌ల మధ్య సమన్వయం ఉంటేనే గ్రామ పాలన బలోపేతమవుతుంది. గ్రామపాలన బలోపేతమైతేనే పంచాయతీరాజ్ వ్యవస్థ మరింత సమర్థవంతంగా పనిచేస్తుంది.అందువల్ల ప్రతి సర్పంచ్, ప్రతి ఉపసర్పంచ్ వ్యక్తిగత విభేదాలను పక్కనపెట్టి గ్రామఅభివృద్ధి, ప్రజాప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునిపరస్పరం సహకరించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

## మోహన్‌రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే వేముల

**చిట్యాల రూరల్, అక్టోబర్ 03, ప్రభాతవార్త :**

చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ నర్రా వినోద భర్త మాజీ సింగిల్విండో చైర్మన్ నర్రా మోహన్‌రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందారు.ప్రస్తుతం వట్టిమర్తిలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న మోహన్‌రెడ్డి శనివారం ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని, బాగోగులను అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సూచనలు పాటిస్తూ తగిన విశ్రాంతి తీసుకుని



త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# నల్లగొండ వార్త



## నీటి లభ్యత ఆధారంగా పంటలను ఎంపిక చేసుకోవాలి

**మండల వ్యవసాయ అధికారి సుంకోజు శ్రీనివాస్**

**నల్గొండ రూరల్ అక్టోబర్ 03, ప్రభాతవార్త:**



నల్గొండ మండలం అప్పాజీపేట గ్రామపంచాయతీ పరిధిలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శనివారం రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మండల వ్యవసాయ అధికారి సుంకోజు శ్రీనివాస్ పాల్గొని రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాభావ పరిస్థితులు, తగ్గుతున్న భూగర్భ జలాల నేపథ్యంలో రానున్న రోజుల్లో సాగునీటితో పాటు తాగునీటికి కూడా ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు. రైతులు తమ వద్ద ఉన్న నీటి లభ్యతను అంచనా వేసుకుని పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు.వరి పంటకు ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో సాగు చేయగల మినుములు, అలసందలు, పెసర్లు, నువ్వులు, వేరుశనగ, కూరగాయలు వంటి ఆరుతడి పంటలను నేల స్వభావం, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సాగు చేయాలని సూచించారు. వ్యవసాయ శాఖ చేపడుతున్న ఇతర కార్యక్రమాల గురించి వివరించి, రైతులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ), స్థానిక రైతులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా వడ్ల కొనుగోళ్లు చేపట్టాలి

**నకిరేకల్, ప్రభాతవార్త. అక్టోబర్ 3:**



రానున్న ఖరీఫ్ వడ్ల కొనుగోలు సీజన్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, పకడ్బందీగా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అధికారులను ఆదేశించారు. రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేసేలా ఏర్పాట్లు చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని వసతులను ముందుగానే సిద్ధం చేయాలని సూచించారు. నకిరేకల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి ఖరీఫ్ వడ్ల కొనుగోలు ముందస్తు ప్రణాళికా సమీక్షా సమావేశాన్ని ఆయన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గం అత్యధికంగా వరి పండించే ప్రాంతమని, రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో ఎలాంటి జాప్యం జరగకూడదన్నారు.ప్రతి గ్రామంలో తేమ శాతం కొలిచే యంత్రాలు, తూకం యంత్రాలు, టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు ముందుగానే అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రైతులకు ధాన్యం విక్రయించిన అనంతరం డబ్బులు ఆలస్యం కాకుండా 48 గంటల్లో వారి ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాగునీరు, నీడ, విద్యుత్ తదితర వసతులు కల్పించాలని సూచించారు. దళారుల ప్రమేయం లేకుండా పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్లు జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. సమీక్షా సమావేశంలో నల్లగొండ జిల్లా డీసీఓ, నియోజకవర్గంలోని అన్ని మండలాల తహసీల్దార్లు, పీఏసీఎస్ సీఈఓలు, ఐకేపీ డీపీఎం, ఏపీఎంలు పాల్గొన్నారు.

# ఇల్లే గ్రంథాలయం

యాదాద్రి భువనగిరి బ్యూరో ,ప్రభాతవార్త



:పేదరికం ఆయనను వెనక్కి నెట్టలేదు. పుస్తకాల కొరత ఆయనలో చదువుపై మరింత ఆకాంక్షను పెంచింది. చిన్నతనంలో ఎదుర్కొన్న కష్టాలే ఆయనను గ్రంథాలయ ఉద్యమకారుడిగా తీర్చిదిద్దాయి. పుస్తకాల కోసం తాను పడిన ఇబ్బందులు మరో తరం ఎదుర్కోకూడదన్న సంకల్పంతో తన ఇంటినే గ్రంథాలయంగా మార్చి, వేలాది మందికి జ్ఞానాన్ని పంచిన మహనీయుడు డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య. యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన ఈ సరస్వతీ పుత్రుడి అసమాన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారంతో గౌరవించింది. దశాబ్దాలుగా విద్య, సాహిత్యం, గ్రంథాలయ ఉద్యమానికి ఆయన చేసిన సేవలు ఇప్పుడు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాయి.

### పేదరికం నుంచి పద్మశ్రీ వరకు ప్రేరణాత్మక ప్రయాణం.

...1938లో వెల్లంకి గ్రామంలో లక్ష్మమ్మ, వెంకటరాజయ్య దంపతులకు జన్మించిన కూరెళ్ల విఠలాచార్య ఐదేళ్ల వయసులోనే తండ్రిని కోల్పోయారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు దారుణంగా ఉండటంతో చదువును కొనసాగించడం కూడా కష్టసాధ్యమైంది. అయితే విద్యపై ఉన్న ఆసక్తి, తల్లి చూపిన త్యాగం, మేనమామ అందించిన ప్రోత్సాహం ఆయనను చదువులో ముందుకు నడిపించాయి. చిన్నతనంలో పుస్తకాలు దొరకక ఇబ్బంది పడిన అనుభవమే తర్వాత వేలాది పుస్తకాలను సమీకరించే దిశగా ఆయనను నడిపించింది.

### 14 ఏళ్లకే గ్రంథాలయ స్థాపన

..సాధారణంగా పిల్లలు ఆటలతో గడిపే వయసులోనే విఠలాచార్య



పుస్తకాల సేకరణ ప్రారంభించారు. కేవలం 14 ఏళ్ల వయసులో చిన్న గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. అప్పట్లో గ్రామాల్లో గ్రంథాలయాలే అరుదుగా ఉండేవి. అలాంటి సమయంలో పుస్తకాలను సేకరించి ప్రజలకు అందుబాటులో ఉంచడం ఆయన దూరదృష్టికి నిదర్శనం. అదే చిన్న ప్రయత్నం తర్వాత భారీ గ్రంథాలయ ఉద్యమంగా రూపాంతరం చెందింది.

### తెలంగాణ ఉద్యమంలోనూ తనదైన పాత్ర..

.తెలంగాణ సాహిత్యం, సంస్కృతి, భాషాభివృద్ధి కోసం విఠలాచార్య నిరంతరం కృషి చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో సాహిత్య కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించారు. నల్గొండలోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయానికి పోతన పేరు పెట్టాలని డిమాండ్ చేస్తూ ఉద్యమం కూడా నిర్వహించారు.

### పద్మశ్రీతో వెల్లంకికి జాతీయ గుర్తింపు.

విద్య, సాహిత్యం, గ్రంథాలయ ఉద్యమం, అక్షరాస్యత కార్యక్రమాలు, గ్రామీణ చైతన్యం వంటి అనేక రంగాల్లో చేసిన సేవలకు గుర్తింపుగానే కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారాన్ని ప్రకటించింది. ఈ పురస్కారం కేవలం విఠలాచార్యకు మాత్రమే కాకుండా గ్రామీణ గ్రంథాలయ ఉద్యమానికే దక్కిన గౌరవంగా భావిస్తున్నారు.పుస్తకం మనిషిని మార్చుతుంది.పుస్తకాలు జ్ఞానాన్ని ఇవ్వడమే కాదు... మనిషి ఆలోచనలను, వ్యక్తిత్వాన్ని, జీవితాన్ని మలుస్తాయి. ప్రతి ఇంట్లో ఒక చిన్న గ్రంథాలయం ఉండాలి. యువత పుస్తకాలతో స్నేహం చేయాలి. పల్లెలు చదువుతో ముందుకు వెళ్తేనే దేశం అభివృద్ధి చెందుతుంది" అని డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య చెబుతున్నారు.గ్రామంలో ఒక చిన్న పుస్తకాల అలమారతో మొదలైన ఆయన ప్రయాణం... నేడు రెండు లక్షల పుస్తకాల జ్ఞాన సామ్రాజ్యంగా ఎదిగింది. అందుకే పల్లె ప్రజలు ఆయనను ప్రేమగా నడిచే గ్రంథాలయంసరస్వతీ పుత్రుడు గ్రంథాలయ విప్లవకారుడని పిలుస్తున్నారు. పద్మశ్రీ పురస్కారంతో ఆయన పేరు జాతీయ స్థాయిలో మారుమోగుతుండగా, వెల్లంకి గ్రామం తెలుగు రాష్ట్రాల సాహిత్య పటంలో శాశ్వత స్థానం సంపాదించుకుంది.




## రిలయన్స్ సూపర్ మార్కెట్లో ఫుడ్ సేఫ్టీ తనిఖీలు

### 118 కేజీల కుళ్ళిన నిల్వలు ధ్వంసం, నోటీసులు జారీ

**భువనగిరి రూరల్ అక్టోబర్ 03 ప్రభాతవార్త**

భువనగిరి పట్టణంలోని రిలయన్స్ రిటైల్ సూపర్ మార్కెట్‌లో శుక్రవారం రాత్రి ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి జ్యోతిర్మయి పర్యవేక్షణలో సంబంధిత అధికారి పి. స్వాతి లు సుమారు రెండు గంటల పాటు సోదాలు నిర్వహించారు.తనిఖీల్లో అపరిశుభ్రత, ఫంగస్ పట్టిన పండ్లు, కూరగాయలు,గడువు ముగిసిన ఉత్పత్తులను విక్రయిస్తున్నట్లు గుర్తించారు. దుర్వాసన వస్తున్న సుమారు రూ. 60 వేల విలువైన 118 కేజీల ఆహార పదార్థాలను ధ్వంసం చేశారు. పెస్ట్ కంట్రోల్, సిబ్బంది మెడికల్ సర్టిఫికెట్లు లేకపోవడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించినందుకు సెక్షన్ 32(1)(బ) కింద యాజమాన్యానికి ఇంప్రూవ్‌మెంట్ నోటీసు జారీ చేశారు.నిర్ణీత గడువులోగా లోపాలు సరిదిద్దకుంటే స్టోర్ ఫుడ్ లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడడం సరికాదని,ప్రజలు కొనుగోలు చేసేటప్పుడు గమనించాలని గడువు తేదీ ముగిసినా, కుళ్లిపోయిన పదార్థాలను గుర్తించి ఫుడ్ సేఫ్టీ అధికారులకు వెంటనే సమాచారం అందించాలని తెలిపారు.

## క్వాలిటీ బేకరీ కి జరిమానా విధించిన మున్సిపల్ అధికారులు

**మోత్కూర్ అక్టోబర్ 3 ప్రభాతవార్త**



మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలోని క్వాలిటీ బేకరీలో బూజు పట్టిన పదార్థాలు అ మ్ముతున్నారని వచ్చిన ఫిర్యాదుల మేరకు మునిసిపల్ అధికారులు శనివారం 5000 రూపాయల జరిమానాన్ని విధించారు. ఇట్టి విచారణలో టీ శ్రావణ్ రెడ్డి, పి వేణుగోపాలరావు, నాగరాజు, నరసింహ, శ్రీకాంత్, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లపై అధికారులతో సమీపేదల సొంతింటి కల

### సహకారం చేసేందుకు కృషి కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ ్డి

**అనంతగిరి అక్టోబర్ 03 ప్రభాత వార్త:**

పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు కోదాడ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి తెలిపారు. శనివారం అనంతగిరి మండలం వసంతపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై రెవెన్యూ,హౌసింగ్ శాఖల అధికారులు,ఎంపీడీవోలతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,కోదాడ నియోజకవర్గానికి రెండు విడతల్లో మొత్తం 5,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని,ప్రస్తుతం అవి వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. పైలట్ ప్రాజెక్టు కింద నియోజకవర్గంలో 1,023 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని,మండలాల వారీగా మోతె మండలంలో 150,నడిగూడెంలో 224,మునగాలలో 155,అనంతగిరిలో 141,చిలుకూరులో 156,కోదాడ మండలంలో 197 ఇండ్లు మంజూరై వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని వివరించారు. వీటిలో 521 ఇండ్లకు ఇప్పటికే గృహప్రవేశాలు పూర్తయ్యాయని తెలిపారు.అదేవిధంగా కోదాడ పట్టణంలో ఇటీవల 560 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కోదాడ పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద గుడిసెల్లో నివసిస్తున్న 357 మందిని గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు సిద్ధం చేశామని,అలాగే సొంత స్థలం ఉండి ఇల్లు లేని మరో 198 మందికి కూడా మంజూరు పత్రాలు అందించినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ప్రస్తుతం సుమారు 3 వేల మంది లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతోందని ఎమ్మెల్యే వెల్లడించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో జాప్యం లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నిర్మాణంలో ఉన్న ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులు గృహప్రవేశాలు చేసుకునేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన పేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష ్యంగా పనిచేస్తానని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తెలిపారు.

## స్టడీ మెటీరియల్ పంపిణీ

**నడిగూడెం, అక్టోబర్ 3, ప్రభాతవార్త:**



నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం ఉచితంగా రూపొందించిన రాజనీతి శాస్త్రం (పాలిటిక్స్) స్టడీ మెటీరియల్‌ను సూర్యాపేట జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిణి బి. సులోచనారాణి శనివారం ఆవిష్కరించి, విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ పుస్తకాలను రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ కొల్లు శ్రీనివాస్ స్వయంగా రూపొందించి, విద్యార్థులకు ఉచితంగా అందజేశారు.ఈ సందర్భంగా డి ఐ ఈ ఓ సులోచనారాణి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో మంచి మార్కులు సాధించేందుకు ఈ మెటీరియల్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, స్వయంగా సొంత ఖర్చులతో స్టడీ మెటీరియల్‌ను ముద్రించి అందించిన డాక్టర్ కొల్లు శ్రీనివాస్‌ను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి. విజయ నాయక్, అధ్యాపక బృందం , పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదలకు కొనసాగుతున్న అన్నప్రసాద వితరణ

**కోదాడ, అక్టోబర్ 3, ప్రభాతవార్త :**

పితృ మహాలయ పక్షాల సందర్భంగా కోదాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక రంగా థియేటర్ వద్ద నిర్వహిస్తున్న 15 రోజుల ఉచిత అన్నదాన కార్యక్రమం శనివారం ఆరో రోజుకు చేరుకుంది. ఈనాటి కార్యక్రమానికి మాజీ సర్పంచ్ పారా సీతయ్య, సూర్యాపేట జిల్లా మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంపటి మధుసూదన్‌లు ముఖ్య అతిథులుగా హాజరై అన్నప్రసాద వితరణను ప్రారంభించారు.ఈ రోజు అన్నదాన కార్యక్రమానికి దాతలుగా యాదా శ్రీనివాసరావు,మీనాకుమారి దంపతులు, పత్తి వెంకటరమణయ్య, వెంకటేశ్వర్లు, నరేందర్ కుటుంబ సభ్యులు ఆర్థిక సహకారాన్ని అందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ పితృ పక్షాల్లో ఆకలితో ఉన్న పేదలకు అన్నదానం చేయడం గొప్ప పుణ్యకార్యమని, సమాజ శ్రేయస్సు కోసం ఆర్యవైశ్య సంఘం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు పైడిమర్రి నారాయణరావు, ప్రధాన కార్యదర్శి పందిరి సత్యనారాయణ, కోశాధికారి గాదంశెట్టి శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ సైదా నాయక్, చల్లా ప్రకాష్, ఇరుకుల్లా చెన్నకేశవరావు, ఓరుగంటి కిట్టు, కొత్తూరు శ్రీను, శంకర్, సాయి, చీదెళ్ల హనుమంతరావు, వెంపటి ప్రసాద్, పైడిమర్రి రామారావు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# జంగా వెంకటయ్య యాదవ్ ను పరామర్శించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ, అక్టోబర్ 3. ప్రభాతవార్త:**
మిర్యాలగూడ మండలం గోగువారి గూడెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మాజీ ఉపసర్పంచ్ జంగా వెంకటయ్య యాదవ్ ఇటివల విద్యుత్ ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడి చేతిని కోల్పోవడంతో శనివారం ఆయనను స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన యోగ క్షేమాలతో పాటు ఆరోగ్య పరిస్థితి, ఘటన వివరాలను అడిగి తెలుసుకుని త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రస్తుత ఆపత్కాలంలో ఆయన కుటుంబానికి తాము ఎల్లప్పుడు అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ ఎస్కే జిందా,కాంగ్రెస్ నాయకులు కట్టబోయిన రామలింగంయాదవ్ సారెడ్డి శంకర్‌రెడ్డి,నాగరాజు యాదవ్, బొడ్డు నరేష్ యాదవ్, కురుపయ్య,దైద మురళి,వెంకటేశ్వరరావు యశోద, నీరుడు అనిల్ సర్పంచి చిలకల మురళి యాదవ్, యాదవ సంఘం జిల్లా నాయకులు



మెండే సైదులు యాదవ్,కంచుగుంట లింగయ్య యాదవ్,బొడ్డు సోమలింగం,భోగి గౌతమ్,కొండల్ యాదవ్,వార్డు సభ్యులు భోగి వెంకటయ్య,పగిడి సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యను సమాజాభివృద్ధికి ఉపయోగించాలి : ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ, అక్టోబర్ 3. ప్రభాతవార్త:**



పట్టుదల, క్రమశిక్షణ,అంకితభావంతో తమ జీవిత లక్ష్యాలను నిర్దేశించుకున్న విద్యార్థులు విద్యార్థి దశలోనే మంచి నడవడిక, సేవాభావం, సామాజిక స్పృహతో మానవత్వ దృక్పథంతో వ్యవహరించి తాము నేర్చుకున్న విద్యను సమాజాభివృద్ధికి వినియోగించేలా పాటుపడాలని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు.శనివారం స్థానిక మినీ రవీంద్రభారతిలో నిర్వహించిన జల్సా కార్యక్రమంలో ఆలిమ్ కోర్స్ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాభ్యాసం పూర్తి అయిన వెంటనే తాము నేర్చుకున్న పరిజ్ఞానంతో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొని స్వయం ఉపాధి రంగాలలో స్థిరపడాలన్నారు. సర్టిఫికెట్ అందుకున్న విద్యార్థులను అభినందించి ప్రత్యేకంగా జీవిత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్య కేవలం జ్ఞానాన్ని సంపాదించుకునే కాకుండా మంచి నడవడిక, క్రమశిక్షణ, సేవాభావం సమాజం పట్ల తమ బాధ్యతను పెంపొందించుకోవడంలో దోహదపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ మహ్మద్ ప్రవక్త ప్రవచించిన శాంతి, ప్రేమ, సోదర భావం, కరుణ, మానవతా విలువలను అలవర్చుకొని మంచి విలువతో సమాజానికి ఆదర్శంగా నిలవాలన్నారు. ఆల్ ఇన్ ఫ్రూట్స్ ని పూర్తి చేసిన విద్యార్థినిలకు వారికి బోధన చేసిన ఉలమాలు, ఉపాధ్యాయులు,మదర్స నిర్వాహకులు, తల్లిదండ్రులను అభినందించారు.ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, మదర్సా నిర్వాహకులు తదితరులున్నారు.

# ఎంప్లాయిస్, టీ ఎం యూ, ఎన్ ఎం యూ కూటమి అభ్యర్థులనే గెలిపించాలి

**మిర్యాలగూడ, అక్టోబర్ 3 ప్రభాతవార్త:**



ఆర్టీసి ఉద్యోగఎన్నికల్లో ఎంప్లాయిస్ యూనియన్ టిఎంయూ ఎన్ఎంయు కూటమి అభ్యర్థులని గెలిపించాలని ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు బాబు అన్నారు. శనివారం మిర్యాలగూడ లో ఏర్పాటు చేసి ఆర్టీసీ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్మికుల కష్టనష్టాలు తీర్చటానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించిన్నట్లయితే విలీన ప్రక్రియ సక్రమంగా చేస్తామన్నారు. డ్రైవర్ కండక్టర్ల ఉద్యోగ భద్రత కల్పిస్తామని గ్యారేజీ సమస్యలు తీరుస్తామని మహిళలకు ప్రత్యేకమైన సెలవులు ఇప్పిస్తామని పేర్కొన్నారు.ఉద్యోగ భద్రతతో కూడుకున్న విలీన ప్రక్రియ మాస్టర్ పేస్కేల్ తో చేయిస్తామని రాష్ట్ర అధ్యక్షులు బాబు తెలిపారు.టీఎంయూ జనరల్ సెక్రటరీ థామస్ రెడ్డి మాట్లాడుతూ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జెఎసి ఏర్పాటు చేసి అప్పటి నుంచి ఇప్పటివరకు కార్మికుల సమస్యల కోసం నిరంతరం పోరాటం చేస్తున్నది మా ఐక్య కూటమి జేఏసీ మాత్రమే అన్నారు. కార్మికులను గాలికి



వదిలేసి పదేళ్ల బానిసత్వాన్ని యూనియన్లు లేకుండా చేసి కార్మికులను మభ్యపెడుతున్న అజ్ఞాత వ్యక్తులను అజ్ఞాతంలోనికి పంపాలన్నారు. త కార్మికులు ఐక్యమై జేఏసి ఈయు టీఎంయూ ఎన్ని అధిక మెజార్టీతో బస్సు నిచ్చెన గుర్తు నే గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిఎంయు జాయింట్ సెక్రటరీ నరేందర్, కోశాధికారి రాఘవ రెడ్డి, ఈ యూ డిప్యూటీ జనరల్ సెక్రటరీ అప్పారావు,ప్రచార కార్యదర్శిలు మనోహర్, మొయినుద్దీన్, మంగ, జిల్లా సెక్రటరీ ఎస్ఎస్ గౌడ్,డిపో కార్యదర్శి సోమయ్య, మహేందర్, పర్వేజ,డికె రెడ్డి, రాష్ట్రకార్యదర్శి పాండురంగయ్య తదితరులు పాల్గొన్నారు. ఏఐటీయు సి బాధ్యులు బంటు వెంకటేశ్వర్ల,ఎస్సీ ఎస్టీ సంఘం జిల్లా కార్యదర్శి డి.వి రత్నం, చైర్మన్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి

**గ్రామసభలో అభివృద్ధి పనులపై చర్చ**

**నార్కెట్ పల్లి, అక్టోబర్ 03, ప్రభాతవార్త :**
మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా మండలంలోని ఏపీ లింగోటం గ్రామంలోని శివాలయం వద్ద సర్పంచ్ పనస సరోజ వెంకటయ్య ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం సర్పంచ్ అధ్యక్షతన ఉపాధి హామీ పనులతో పాటు వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళిక 2027-28లో చేపట్టాల్సిన పనులను గుర్తించేందుకు తుది గ్రామసభ సమావేశం నిర్వహించారు.సమావేశంలో ఉపసర్పంచ్ కొరివి శంకరయ్య, ఏపీవో శిరీష, పంచాయతీ కార్యదర్శి జయసుధ, పాలకవర్గ సభ్యులు దాసరి రమాదేవి, ఉగ్గపల్లి సరిత, గట్టిగుండ్ల పద్మ, గడ్డం నరేష్, మేడబోయిన కళ్యాణ్, కోనేటి స్వామి, మండల సమాఖ్య అధ్యక్షురాలు బండి పద్మ, గ్రామస్థాయి అధికారులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు వస్తుప్పల చంద్రయ్య, దాసరి సైదులు, ఉగ్గపల్లి లింగస్వామి, యువకులు తదితరులు హాజరయ్యారు.



## మిర్యాలగూడ




# పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

**మాడుగులపల్లి, అక్టోబర్ 3,ప్రభాత వార్త:**



మండలంలోని అర్హత కలిగిన పట్టభద్రులందరు నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఎమ్మెల్సీ స్థానానికి జరగబోయే ఎన్నికల్లో ఓటు వేసేందుకు, అర్హత కలిగిన పట్ట భద్రులు ఎమ్మెల్సీ ఓటుకు, సంబందిత ధ్రువీకరణ పత్రాలతో నవంబర్ 26 తారీఖులోపు, అంతర్జాలంలో ఓటు నమోదు చేసు కోవాలని, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్‌రెడ్డి కోరారు.

# మిర్యాలగూడలో నేడు షీ నీడ్స్ ప్రారంభం

**మిర్యాలగూడ,అక్టోబర్ 3, ప్రభాతవార్త:**




మిర్యాలగూడ పట్టణంలోని హనుమాన్ పేటలో నేడు ఆదివారం షీనీడ్స్ శారీస్... రెడీమేడ్ షాప్ ను సినీ హీరోయిన్ రితిక నాయక్ చేతుల మీదుగా ప్రారంభిస్తున్నారు.తెలంగాణ రాష్ట్రంలో వస్త్ర వ్యాపార రంగంలో ప్రముఖంగా పేరుగాంచిన షీనీడ్స్ సంస్థ..14వ బ్రాంచ్ గా మిర్యాలగూడ లో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్నారు. నేడు ప్రారంభించబ డుతున్న షీ నీడ్స్ వస్త్రవ్యాపార సంస్థ ను మిర్యాలగూడ ప్రాంత ప్రజలు ఆదరించాలని మేనేజింగ్ డైరెక్టర్లు రోహిత్, వినీత, గుండా కుటుంబ సభ్యులు కోరారు.వారి వెంట మేనేజ్ మెంట్ ఇంచార్జ్ శ్రీధర్ ఉన్నారు.

# బెల్ట్ షాపుల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి

**మిర్యాలగూడ, అక్టోబర్ 3 ప్రభాతవార్త:**
బెల్ట్ షాపుల నిర్వాహకులపై ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ మండలం జంకు తండా పాలకవర్గం శనివారం తీర్మానం చేసింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మేరావత్ చిన ధనమ్మ , వార్డు సభ్యులు రాజన్న, రమేష్,బుజ్జి, రామారావు,చరణ్ మాట్లాడుతూ గ్రామంలో బెల్టు షాప్ ల నిర్వాహకులు సమయపాలన పాటించకుండా విచ్చలవిడిగా మద్యం విక్రయిస్తున్నారని, దీంతో మందుబాబులు ప్రజలను భయాం దోళనకు గురి చేస్తూ మహిళల పట్ల అసభ్యంగా ప్రవరిస్తున్నట్లు పేర్కొన్నారు.తక్షణమే ఎక్సైజ్,పోలీస్ అధికారులు బెల్ట్ షాప్ నిర్వాహకులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని తీర్మానించారు.

# వనిపాకల ఆరోగ్య ఉపకేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ

**చిట్యాల రూరల్, అక్టోబర్ 3, ప్రభాతవార్త:**



చిట్యాల మండలంలోని వనిపాకల ఆరోగ్య ఉపకేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాహుల్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపకేంద్రంలో నిర్వహిస్తున్న టీకాల కార్యక్రమాన్ని పరిశీలించి, సంబంధిత రికార్డులు, రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, టీకాల కార్యక్రమానికి సంబంధించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవల్లో నాణ్యతను పాటించాలని తెలిపారు. ఆయన వెంట నల్లగొండ డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ నాగేష్, హెచ్ఈఈఓ అంజయ్యగౌడ్, ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం

## మున్సిపల్ చైర్మన్ కొణతం వెంకటరెడ్డి

**నేరేడుచర్ల అక్టోబర్ 3 ప్రభాతవార్త**

ప్రజా సంక్షేమమే రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వ లక్ష్యమని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి అన్నారు, ఆయన శనివారం నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో నిపలు వార్డులలో మున్సిపల్ వైస్ చైర్మన్ నూకుల సందీప్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు తో కలిసి స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి 6 కేజీ ల చొప్పున ఇచ్చి ప్రతి ఒక్క పేదవాడు సన్నరేషన్ బియ్యం తినా లాని లక్ష్యంతోరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కృషికి ప్రతి ఒక్క పేద ప్రజలు రుణపడి ఉంటారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చినఇచ్చిన 6 గ్యారంటీల లో ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు వినియోగం, సన్న రేషన్ బియ్యం, ఆసరా పింఛన్లు, రైతులకు రైతు భరోసా పథకం ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఉచిత పథకాలు అందిస్తూ చేయూతనిస్తుందన్నారు, మున్సిపాలిటీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో నేరేడుచర్ల మున్సిపాలిటీ లో మోలిక వసతులు కల్పిస్తూ అభివృద్ధి పనులు చేపడు తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ లు గగులోతు రవి



నాయక్, యారవ లక్ష్మీ శ్రీనివాస్, ఇంజమూరి శ్రీకాంత్, తాళ్ల లావణ్య, ఇంజ మూరి వెంకటమ్మ , షేక్ షహనాజ్ ,మహమ్మద్ అబ్దుల్ కలీం, కోఆప్షన్ సభ్యులు అలక శ్రవణ్ రెడ్డి, షేక్ మొగలాబి సహకార సంఘం రెక్టర్లు దేవులపల్లి శంకరాచారి తాళ్ల సురేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గజ్జల కోటేశ్వరరావు, డి.పురోషోత్తం రెడ్డి యారవ సురేష్, వల్లంశట్ల నాగజ్యోతి,కట్ట భూపాల్ రెడ్డి గంజిరాల శ్రీనివాస్ బెల్లంకొండ శేఖర్ రేషన్ డీలర్లు చింతమల్ల సైదులు కొమ్రరాజు రమాదేవి, రవి, ఎల్లయ్య, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

## ఎం ఎల్ సి ఎన్నికల్లో జన సైనికులు సమన్వయంతో పని చేయాలి

### నియోజకవర్గం ఇన్ చార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు



**నేరేడుచర్ల అక్టోబర్ 3 ప్రభాతవార్త** వరంగల్, ఖమ్మం ,నల్లగొండ పట్ట భద్రుల ఎం.ఎల్.సి ఎన్నికల్లో జనసైనికులు సమన్వయంతో పని చేయాలని జనసేన పార్టీ హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్ చార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు, శనివారం నేరేడుచర్ల లోని రాచకొండ సీతారామ నరసయ్య టౌన్ హాల్లో నిర్వహించినజనసేన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం లో మాట్లాడుతూరాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల విధానం, ఓటర్ల నమోదు, క్షేత్ర స్థాయిలో చేపట్టాల్సిన కార్యాచరణపై పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. జనసేన పార్టీ ఉమ్మడి వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గాడల శ్రీనివాసరావు గెలుపుకు నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు, ఓటు హక్కుకు అర్హులైన పట్టభద్రులకు ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలని, యువత ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుగ్గా పాల్గొనేలా ప్రోత్సహించాలని సూచించారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు, అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసు కెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ కోఆర్డినేటర్లు యడమ రాజేష్, పనుతుల జయరాం, 14వ వార్డు కౌన్సిలర్ సరికొప్పుల విజయలక్ష్మి అందే శ్రీను, సైదులు యాదవ్, కొమ్మరాజు శ్రీను, హసన్మియా, సాయి చరణ్, నరేష్ కీసర, మధు, మట్టయ్య, గోపి, వంశీ, మణిబాబు తదితర జనసేన నాయకులు, పట్టభద్రులు పాల్గొన్నారు.

## శ్వేత హాస్పిటల్‌లో అరుదైన చికిత్స

### మహిళ కడుపులోంచి 10 కేజీల కణితి తొలగింపు



**హుజూర్‌నగర్ టౌన్, అక్టోబర్ 3, ప్రభాత వార్త:** హుజూర్ నగర్ పట్టణంలోని లింగగిరి రోడ్ లో ఉన్న శ్రీ శ్వేత హాస్పిటల్ లో శనివా రం డాక్టర్ శ్వేత అట్లూరి, డాక్టర్ జి సునీల్ కుమార్ లు సంయుక్తంగా ఒక మహిళ కడుపులో ఉన్న 10 కేజీల కణితిని శస్త్ర చికిత్స ద్వారా తొలగించా రు. నియోజకవర్గంలోని మఠంపల్లి మండలం చెన్నాయిపాలెంకు చెందిన బానోత్ భజిని అనే 45 సంవత్సరముల మహిళ కు గత కొన్ని సంవత్సరా లుగా కడుపు నొప్పితో బాధపడుతూ చికిత్స కోసం శ్రీ శ్వేత హాస్పిటల్ లో చేరగా డాక్టర్స్ శ్వేత అట్లూరి, డాక్టర్ జి సునీల్ అన్ని పరీక్షలు నిర్వహించి కణితిని గుర్తించారు. అనంతరం శస్త్ర చికిత్స ద్వారా మహిళ కడుపు లోంచి 10 కేజీల కణితిని తొలగించారు. చాలా క్లిష్టతరమైన ఆపరేషన్ ను హుజూర్ నగర్ లో తక్కు వ ఖర్చుతో చేసిన హాస్ప టల్ యాజమాన్యానికి, వైద్యులకు బాధిత మహి ళా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలి పారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందేలా చూస్తాం

**హుజూర్ నగర్ రూరల్, అక్టోబర్ 3, ప్రభాతవార్త**



మండల పరిధిలోని లింగగిరి గ్రామ పంచాయతీ ఆవరణలో రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాల శాఖామాత్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం స్మార్ట్ రేషన్ కార్డులను గ్రామ సర్పంచ్ మేడి సునీత రమణ ,మాజీ జెడ్పిటిసి హాఫీజానిజాముద్దీన్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను అందిస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ కార్డులు అందేలా చూస్తామని తెలిపారు. రేషన్ కార్డు కేవలం బియ్యం కోసమే కాదని, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆధారమని పేర్కొన్నారు. లబ్ధిదారులు స్మార్ట్ కార్డులు అందుకున్నందుకు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు చల్లమల్ల రాఘవయ్య ,ఉపసర్పంచ్ చల్లమల్ల సతీష్, అమీనా, బాబు ,శంషుద్దీన్, నాగయ్య, హేమలత, నాగరాజు ,అన్వేష్ , గ్రామ కార్యదర్శి సోనేర్, నాగేశ్వరరావు ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## సోమవరం జై గౌడ నూతన కమిటీ ఎన్నిక

**నేరేడుచర్ల అక్టోబర్3 ప్రభాతవార్త**







నేరేడుచర్ల మండలం సోమవరం గ్రామంలోజై గౌడ్ రాష్ట్ర కార్యదర్శి కొప్పు లక్ష్మీనారాయణ గౌడ్ ఆధ్వర్యం లో సమావేశమై నూతన కమిటీని ఎన్ను కున్నారు, అధ్యక్షు లుగా పెండెం వెంకన్న గౌడ్ ప్రధాన కార్యదర్శిగా కారింగుల శ్రీనివాస్ గౌడ్ కోశాధికారిగా పెనం లక్ష్మణ్ గౌడ్ ఉపాధ్యక్షు లుగా పెండెం అనిల్ కుమార్ గౌడ్ పెండెం సతీష్ గౌడ్ కార్యవర్గ సభ్యులుగా వల్లపు దాసు ఎల్లయ్య ,కట్కూరి రామస్వామి,మామిడి సోమయ్య , పెండెం అశోక్ , పెండెం గురువయ్య, శ్రీనివాస్, వల్లబ్దాసు వెంకటేశ్వర్లు లను ఎన్నుకున్నారు,అనంతరం కొప్పు లక్ష్మీనారాయణ గౌడ్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఎక్స్ గ్రేసియా నువెంటనే చెల్లించాలని గీత కార్మికులకు ప్రతి వ్యక్తికి లైసెన్సు , వాహనాలను ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు,

## శ్రీ వేంకటేశ్వరునికి వైభవంగా అర్చనలు, అభిషేకములు

**మేళ్ళచెర్వు అక్టోబర్3 ప్రభాతవార్త**



స్థానిక శ్రీ గోదా భూనీల సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి, శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయాలలో శనివారం సందర్భంగా తులసీదళాలతో అర్చనలు. పంచా మృత అభిషేకములు, మంగళ హారతులు, పల్లకీ సేవలు, గుడ సేవలు, గోమాతకు పూజలు, వివిద ప్రత్యేక పూజలు, దైవనామస్మరణ భజన కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నరగిరినాథుని నర్సింహాచార్యులు, రంగ భట్టరా చార్యులు, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణ మాచార్యులు, నల్లాన్చక్రవర్తుల వెంకటేప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవా చార్యులు, భట్టర్ శేషాచార్యులు, అధిక సంఖ్యలోభక్తులు పాల్గొన్నారు.

## శివపార్వతులకు ఆరుద్ర నక్షత్ర అర్చనలు, అభిషేకములు



**మేళ్ళచెర్వు అక్టోబర్3 ప్రభాతవార్త** స్థానిక శ్రీ ఇష్టకామేశ్వర సమేత శ్రీ స్వయం భు శంభు లింగేశ్వర స్వామివారి ఆలయంలో శనివారం శ్రీ శివయ్యస్వామివారి జన్మనక్షత్రమైన ఆరుద్ర నక్షత్ర సందర్భంగా బిల్వ అర్చనలు. పాలాబి షేకములు, సహస్రనామ అర్చనలు, శివపార్వతులకు ప్రత్యేక పూజలు, మంగళహారతులు, గోమాతకు పూజలు, గుడి సేవలు, దైవనామస్మరణ భజన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహణ అధికారి నాగేళ్ల శంభిరెడ్డి, పెండ్లి లచ్చయ్య, కొంకపాక శివవిష్ణువర్ధన శర్మ. శివ ధనుంజయ శర్మ, సాయి మహేష్ శర్మ, కూన్రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, ధర్మకర్తలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# 175 మందిని కాపాడిన ఇండియన్ పైలెట్ కు కాంగ్రెస్ కనీసం మద్దతు ఇవ్వలేదు

**యాదగిరిగుట్ట అక్టోబర్ 03, (ప్రభాత వార్త ):**

175 మందిని కాపాడినటు వంటి ఇండియన్ పైలెట్ కు కనీసం మద్దతు ఇవ్వలేని స్థితిలో ఉంది ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ఉంది అని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటే శ్వర్లు అన్నారు. కర్ణాటక నూతన సహప్రభారి గా నియమితులైన సందర్భంగా ఆయన యాదగిరిగుట్ట దేవస్థానం లోని లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న అనంతరం కొండ కింద బిజెపి నాయకులు డప్పు వాయిద్యా లతో ఘన స్వాగతం పలికారు. అనంతరం పాదాల వరకు ర్యాలీ నిర్వహించి ఇటీవల విమాన ప్రమాదంలో ఉగ్రదాడికి గురైన పైలట్ స్మిత్ మచ్చర్ ఆరోగ్యం త్వరగా కోలుకో వాలని స్వామివారి పాదాల వద్ద పాఠశాల విద్యార్థులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఖమ్మం నల్గొండ వరంగల్ పట్టబద్రుల ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 175 మంది ని కాపాడినటువంటి ఒక ఇండియన్ పైలెట్ కు కనీసం మద్దతు ఇవ్వలేని స్థితిలో ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ఉంది అని ఆయన అన్నారు. వీళ్లు కేవలం మతాల ఆధారంగా రాజకీయం చేస్తున్నారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు లేని విధంగా ఎస్ఐఆర్ పై తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్సీలు ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని పట్టబద్ధులను కోరారు.అలాగే యాదగిరిగుట్ట మున్సిపల్ జరుగుతున్నటు వంటి అవినీతి విషయం మీద ఈమధ్య మా బిజెపి కౌన్సిలర్లు అద్భుతమైన పోరాటం చేస్తున్నారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీని ప్రక్షాళన చేయాల్సిన అవసరం



ఎంతైనా ఉందని,లేనిపక్షంలో ముందు భారీ పోరాటం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య జిల్లా మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్ జిల్లా సెక్రెటరీ కృష్ణ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాయ దశరథ ,పట్టణ కౌన్సిలర్లు బోడరాధ ,కర్రె మాధవి మండల అధ్యక్షురాలు గుంటుపల్లి మహేశ్వరి సత్యం ,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దయ్యాల కుమార్ ,కిసాన్ జిల్లా అధ్యక్షులు పక్కి రాజేందర్ రెడ్డి ,బిజెపి జిల్లా సెక్రెటరీ లక్ష్మీనారాయణ ,జిల్లా కార్యవర్గ సభ్యులు బండారపు మల్లేష్ ,బోనగిరి శ్యామ్ ,అశోక్ ,జిల్లా ఓబీసీ సెక్రెటరీ దొమ్మాట ప్రభాకర్ , జిల్లా కౌన్సిల్ నెంబర్ ఆకుల చంద్ర మోళి,పట్టణ ప్రధాన కార్యదర్శిలు నరేష్ ,సురేష్ ,జిల్లా సెక్రటరీ బోడ బుచ్చిబాబు సీనియర్ నాయకులు రంగసత్యం ,నల్ల వెంకటరెడ్డి, సుదగాని శివకుమార్ ,బోడ సురేష్ ,ఆవుల సత్యనారాయణ ,శివరాత్రి శ్రీశైలం ,వంశీ ,నరేష్ ,జిగిని నవీన్ ,నల్ల వాసుదేవ రెడ్డి, శ్యామ్ ,లక్ష్మయ్య ,శరత్ రెడ్డి ,ప్రశాంత్ ,శివాజీ ,తదితరులు పాల్గొన్నారు.

యాదగిరి గుట్ట వార్త

## రూపాయి ఉద్యమకారుడి ప్రవర్తన హాస్యాస్పదం

**రాజాపేట, అక్టోబర్ 3 ప్రభాతవార్త**



కరోనా సమయంలో ఎమ్మెల్యే కాకముందు పిట్టలగూడెం ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసం సొంత నిధులు వెచ్చించి, ప్రభుత్వ విప్ హోదాలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు బీర్ల ఐలయ్య చేపట్టి నిత్యం వారి బాగోగులు చూస్తుండగా, గిట్టనికొండ స్వార్ధ రాజకీయ నాయకులు ఒక రూపాయి ఉద్యమకారుడు గుజ్జుల రామచంద్రారెడ్డి నీ అడ్డం పెట్టుకొని అనవసర రాద్ధాంతం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఇంజ నరేష్ విమర్శించారు. పిట్టలగూడెం గ్రామాన్ని కాంగ్రెస్ బృందం సందర్శించి ప్రజలతో మాట్లాడిన అనంతరం ప్రజల అభిప్రాయాన్ని ఇంజ నరేష్ శనివారం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజాపాలనలో భాగంగా,కరోనా కష్టకాలంలో బీర్ల ఫౌండేషన్ ద్వారా పిట్టలగూడెం వాసులకు నిత్యవసర సరుకులు అందించగా, ఎమ్మెల్యే అయిన తర్వాత పిట్టలగూడెంకు

దూది వెంకటాపురం, సోమారం మధ్యలో తాత్కాలిక రోడ్డు వేయించారన్నారు. ఇప్పుడు ..రూ. 5 కోట్ల 40 లక్షలతో నమిల నుండి పిట్టలగూడెంకు డాంబర్ రోడ్డు నిర్మాణానికి గత వారమే ప్రొసీడింగ్ ఆర్డర్ కాపీ తీసుకొని, సంబంధిత కాంట్రాక్టర్ ద్వారా గ్రామానికి రావడానికి సమయం తీసుకున్నారని వివరించారు.నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రభుత్వ కార్యక్రమాలలో భాగంగా ఈ వారానికి ప్లాన్ చేస్తున్న సందర్భంలో ఈ విషయాన్ని తెలుసుకున్న అక్కసుతో 2018, 23 ఎన్నికల సమయంలో ఒక్క రూపాయి అని వచ్చే వ్యక్తీ, కండ్లు చెవులు ఉన్నాయా? ఉంటే పిట్టలగూడెం పోయి చూడని ప్రశ్నించారు. ..అంగన్వాడీ బిల్డింగ్ నిర్మాణం, సీసీ రోడ్లు పూర్తి ప్రత్యేక కమ్యూనిటీ హాల్ నిర్మాణంలో ఉందన్నారు. కనబడుతాయి.ఇప్పటికైనా పిట్టలగూడెం పోయి చూసి, తప్పును ఒప్పుకొని, అక్కడే ముక్కు నేలకు రాసి బీసీ ఎమ్మెల్యేను సన్మానించు, నీకు మంచి పేరు తెచ్చుకో, అని ఇంజ నరేష్ సలహా ఇచ్చారు. బీసీ ఎమ్మెల్యే ఐలయ్య ని విమర్శిస్తే గ్రామాల్లో ఇటువంటి మాయల ఫకీర్ గాళ్లను ప్రజలు తిరగనీయరన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్, ఆలేరు వ్యవసాయం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వర్ బాలరాజ్ గౌడ్, జిల్లా కార్యదర్శి ఇంజనరేష్, పిఎసిఎస్ డైరెక్టర్ నారాయణరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తిని సుధాకర్ స్థానిక వార్డు మెంబర్లు, జెట్ట సిద్ధులు సర్పంచులు నడిమింటి నరేష్, భీమగాని రూపా బాల నర్సయ్య గౌడ్, నాయకులు బైర పాండు, ఐరేని నవీన్ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షుడు బాల మల్లేష్, రాజాపేట డాక్టర్ చింతల రవి, నక్కిర్త కనకరాజు, పోచంగళ్ళ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వాగులో చెత్త డంపింగ్‌ను అరికట్టాలి

**1వ వార్డులో వైకుంఠధామం ఏర్పాటు చేయాలి:**

**కౌన్సిలర్ పాకాల మోనిక హరీష్**



**ఆలేరు, అక్టోబర్ 3 (ప్రభాతవార్త)**

:ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో వాగులో డంపింగ్ చేస్తున్న చెత్తను వెంటనే తరలించాలని, వార్డులో వైకుంఠధామం (స్మశాన వాటిక) ఏర్పాటు చేయాలని 1వ వార్డు కౌన్సిలర్ పాకాల మోనిక హరీష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వార్డులో చెత్త డంపింగ్‌కు సరైన స్థలం లేకపోవడంతో వాగులో చెత్త వేస్తున్నారని, దీంతో పారిశుధ్య సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. ఇళ్ల నుంచి సేకరించే చెత్తను శాస్త్రీయంగా నిర్వహించేందుకు తగిన స్థలాన్ని కేటాయించాలని కోరారు. అలాగే వార్డులో స్మశాన వాటిక లేకపోవడంతో ప్రజలు అంత్యక్రియల సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ రెండు సమస్యలు ప్రజల ప్రాథమిక అవసరాలకు సంబంధించినవని, మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి డంపింగ్ యార్డ్‌తో పాటు వైకుంఠధామం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. వార్డు ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు యాట శివ, పాషికంటి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## నానో యూరియా పై ప్రదర్శన క్షేత్రం

**ఆత్మకూరు ఎం అక్టోబర్ 3 ప్రభాతవార్త**

మండలంలో పల్లెపాడు గ్రామంలో గజ్జెల్లి శంకరయ్య పొలంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆత్మ పథకంలో భాగంగా నానో యూరియా వాడకంపై వ్యవసాయ క్షేత్రం ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఏవో శ్రీనివాస్ మాట్లాడుతూ సులభం లేబర్ ఖర్చు తగ్గుతుంది. పర్యావరణం పరిరక్షణ చేస్తుంది. అని రసాయన ఎరువులు వాడకం తగ్గుతుందని అధిక దిగుబడుల కోసం రైతుల ఆదాయం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. నాణ్యమైన ఆహారం సాధ్యం చేస్తుందని భూమి యొక్క సమతుల్యతను కాపాడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ అంబటి వేణు ,గ్రామ సర్పంచ్ సుంకరి మంజుల పరుశరాములు, రైతులు వార్డు మెంబర్లు , పాల్గొన్నారు.

## గ్రాడ్యు ఎడ్స్ కు ఎన్నికల కాంగ్రెస్ గుణపాటానికి బుద్ధి చెప్పాలి

**ఆత్మకూర్ ఎం సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై రేవంత్ రెడ్డి తీటా మాటలతో జనాలను మోసం చేసి మోసగిస్తున్నారని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం నాడు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిరిసిల్లకపోయి ముఖ్యమంత్రి ఏం సాధించింది ఏమిటని ఆడ అభివృద్ధి పనులకు చేశావా, కేసీఆర్ మీద నిప్పులు చల్లి, మాట్లాడావా అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ఇప్పటికైనా దుర్బర మాటలు మార్చుకొని ప్రజలకు సేవ చేస్తారని ఉద్దేశంతో నిన్ను ఎన్నుకున్నారని ప్రతి నియోజకవర్గంలో పని చేసుకుంటూ పోయి ప్రజల్లో నిరూపించుకోవాలని ఆయన పేర్కొన్నారు. రైతులకు రైతుబంధు లేదు, రైతు బీమా లేదు, కళ్యాణ లక్ష్మి లేదు, పింఛన్లు 2000 నుండి 4000 పెంచుతానని మేనిఫెస్టోలో పెట్టి ఇంతవరకు అమలు చేయలేకపోతున్నాం, చెప్పి ఏమి చేయలేకపోతున్నారని ఆరోపించారు. గ్రామంలో గ్రామ పంచాయతీలో నిధులు లేక దోమలతో డెంగ్యూ జ్వరాలతో, మోరీలు లేక, సిసి రోడ్ ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ ,జిల్లా నాయకుడు జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, కోరే బిక్షపతి, మండల నాయకులు బీసు ధనలక్ష్మి సోలిపురం అరుణ, పంజాల వెంకటేష్ గౌడ్ ,కోర వెంకన్న, నాతి రాజు ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల చెంతకే వైద్యం..

## కొల్లూరులో మెగా వైద్య శిబిరం

**.కొల్లూరు, అక్టోబర్ 3 (ప్రభాతవార్త):**

గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో కొల్లూరు గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మెడిసిటీ హాస్పిటల్ సహకారంతో గ్రామ సర్పంచ్ జనగామ సుధారాణి శ్రీపాల్ రెడ్డి, ఉపసర్పంచ్ గాజుల దశరథ్, వార్డు సభ్యుల ఆధ్వర్యంలో శిబిరం జరిగింది. క్యాంపు నిర్వాహకులు గ్యాదపాక మల్లేష్, గాజుల వెంకటేష్ యాదవ్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. శిబిరంలో గ్రామ ప్రజలకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు, ఆరోగ్య సమస్యలపై వైద్యులు తగిన సలహాలు, సూచనలు అందించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. తమ గ్రామంలోనే ఉచిత వైద్య సేవలు అందుబాటులోకి రావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం ద్వారా ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందడంతో పాటు, వ్యాధులను తొలిదశలోనే గుర్తించి తగిన వైద్యం పొందే అవకాశం కలుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పీసీసీ జనరల్ సెక్రటరీ, ఆలేరు పీఏసీఎస్ చైర్మన్ జనగాం ఉపేందర్ రెడ్డి, ఆలేరు హ్యాండ్లూమ్ వివర్స్ కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ దాసి శంకర్, ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజనా బాలమణి భాస్కర్, టీపీసీసీ కార్యదర్శి పరునంది భాస్కర్, పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వైద్య సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రాజాపేట లో పోషకాహార వారోత్సవాలు

**సిడిపిఓ రేఖల స్వరాజ్యం చేతుల మీదుగా అన్నప్రాసన రాజాపేట**

**అక్టోబర్ 3 ప్రభాతవార్త**

రాజాపేట మండల కేంద్రంలోనీ రాజపేట అంగన్వాడి కేంద్రం 1 సెంటర్ లో ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి రేఖల స్వరాజ్యం ఆధ్వర్యంలో పోషకాహార వారోత్సవాలు శనివారం నిర్వహించారు . ఈ వారోత్సవాల్లో భాగంగా తల్లులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు లభించే ఆహార పదార్థాల గురించి 1000గోల్డెన్ డేస్ గురించి వివరించారు. పిల్లల మైలురాళ్ల గురించి తల్లులకు తెలిపారు. ఆరు నెలలునిండిన చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ విజయరాణి హెచ్ఈఓ బి కునాయక్ సూపర్వైజర్ రమణ కుమారి జ్యోతి అనిత అంగన్వాడి టీచర్ భాగ్యలక్ష్మి పార్వతి భారతి చంద్రకళ ఆశ వర్కర్ కృష్ణ లీల జయశ్రీ తల్లులు పాల్గొన్నారు.

# రాజపేట ఆసుపత్రి ఎదుట నల్ల బ్యాడ్జీలతో సిబ్బంది నిరసన



రాజాపేట: అక్టోబర్ 3 ప్రభాతవార్త

భూదాన్ పోచంపల్లిలో విధులు నిర్వహిస్తున్న డా. శ్వేత పై జరిగిన దాడి ఘటనను తీవ్రంగా ఖండిస్తూ రాజాపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మోసెస్ రాజ్ ఆధ్యర్యంలో వైద్య ఉద్యోగులు నల్ల బ్యాడ్జ ధరించి శనివారం నిరసన వ్యక్తం చేశారు. నిరసనలో సి ఎచ్ ఓ విజయరాణి, ఎచ్ ఇ ఓ భీకు నాయక్, స్టాఫ్ నర్స్ సరిత, ఎచ్ వి విజయలక్ష్మి ్మ, జూనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ , హెల్త్ అసిస్టెంట్ ఉపేందర్, అలేఖ్య పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

...ఉద్యోగ భద్రత, సమాన వేతనాలు కల్పించాలి: వంగపల్లి శ్రీనివాస్

మాదిఆలేరు, అక్టోబర్ 3 ప్రభాతవార్త:



రాష్ట్రవ్యాప్తంగా ప్రజారోగ్య పరిరక్షణలో కీలకంగా పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆలేరులో శనివారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజలు నిద్రిస్తున్న సమయంలోనే పారిశుద్ధ్య కార్మికులు విధుల్లోకి దిగి గ్రామాలు, పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుతున్నారని అన్నారు.పారిశుద్ధ్య కార్మికుల సేవలు లేకుండా ప్రజారోగ్య వ్యవస్థ ముందుకు సాగదని పేర్కొన్నారు.కరోనా విపత్కర సమయంలో ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించిన పారిశుద్ధ్య కార్మికులపై అప్పట్లో ప్రశంసలు కురిపించిన పాలకులు ప్రస్తుతం వారి సమస్యలను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు.పభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు, అన్ని సామాజిక భద్రతా సౌకర్యాలు కల్పించాలని, విధి నిర్వహణలో ప్రమాదాలకు గురయ్యే కార్మికులకు ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రక్షణ పరికరాలు, ఆరోగ్య భద్రత, బీమా సౌకర్యం కల్పించడంతోపాటు వారి కుటుంబాలకు కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతామని వంగపల్లి శ్రీనివాస్ మాదిగ హెచ్చరించారు. త్వరలోనే ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు.కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు కందుల రామన్ మాదిగ, రాజాపేట మండల అధ్యక్షుడు దగ్గుల విష్ణు మాదిగ, మాజీ మండల అధ్యక్షుడు అందే సుధాకర్, మండల నాయకుడు రాంచర్ల సిద్దులు, బోడ నరేష్, కందుల మధు, వంగపల్లి శ్రీకాంత్, గౌతమ్ రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

ఆత్మకూరు ఎం అక్టోబర్ 3 ప్రభాత వార్త

మండల కేంద్రానికి చెందిన బుషిగంపల లక్ష్మి ్మ ఆకస్మికంగా గుండెపోటుతో మృతి చెందిన మృతురాలికి సొంత ఇల్లు లేక భూమి లేక ఏమీ లేక ఉన్న దిక్కుతో ఉన్న ఆమెకు గ్రామంలో ఉదార స్వాభావంతో వారందరు తోచినంత 19,300 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బీసు ధనలక్ష్మి ్మ చందర్ గౌడ్, మాజీ సర్పంచ్ జన్నాయి కోడె నగేష్ ,గౌడ సంఘం అధ్యక్షుడు పంజాల నరసయ్య గౌడ్, ఉపాధ్యక్షులు ఉపాధ్యక్షులు నాతి రాజు గౌడ్, నాయకులు రాచమల్ల సత్తయ్య, లోడి మధు గౌడ్, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ములుగురి సత్యనారాయణ గౌడ్, శివాజీ యువజన మండల ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్ ,శివాజీ యువజన మండల ఉపాధ్యక్షులు మలగ క్రాంతి, వార్డు సభ్యులు గట్టు విశాల్ ,గౌడ సంఘం యువజన నాయకులు రవి గౌడ్, వీర సార్ నరహరి గౌడ్, పంజాల రాజు గౌడ్, లోడి మహేష్ గౌడ్, లోడి సత్తయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి కష్టపడి ఉన్నత శిఖరాలకు ఎదగాలి

మద్దిరాల అక్టోబర్ 3 ప్రభాత వార్త:



ప్రతి విద్యార్థి కష్టపడి ఉన్నంత శిఖరాలకు ఎదగాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉన్నిసా బేగం అన్నారు. శనివారం మద్దిరాల మండల పరిధిలోని గోరెంట్ల జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో రిటైర్డ్ ఎంఈఓ నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి అరుణ దంపతుల మనమరాళ్ల మనవల్ల పుట్టినరోజు సందర్భంగా పాఠశాలలోని 70 మంది విద్యార్థులకు ఇంగ్లీషు తెలుగు డిక్షనరీ పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకొని ప్రయోజకులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తంగెల్ల లక్ష్మీ ్మకాంతరెడ్డి , బందు కృష్ణయ్య, శనిగల యాదగిరి, మల్లయ్య, సత్యనారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## ఆపదలో ఉన్నకుటుంబాలకుఅండగాసీఎంఆర్ ఎఫ్



నూతనకల్.. అక్టోబర్ 03 ప్రభాతవార్త.

.ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా పీఎంఆర్ఎఫ్ చెక్కులు ఉపయోగపడుతున్నాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్ట మల్లారెడ్డి అన్నారు శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 14 మంది లబ్ధిదారులకు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ సహకారంతో వారి ఆదేశాల మేరకు నాలుగు లక్షల ఇరవై ఒక్క వేల రూపాయల సీఎంఆర్ ఎఫ్ చెక్కులను అందజేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో గుగులోత్ కృష్ణ నాయక్ పాండవుల లింగన్న బోల్కా సైదులు యాదవ్ నేనావాత్ సురేందర్ నాయ క్ రవిశంకర్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## ఉప సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులుగా నాగం సరిత సుధీర్ రెడ్డి ఎన్నిక

.నూతనకల్, అక్టోబర్ 03 ప్రభాతవార్త.



.ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులుగా నాగం సరిత సుధీర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వర్కింగ్ ప్రెసిడెంట్ బందు యాకయ్య తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ఆయా గ్రామాల ఉపసర్పంచులు ఉమాదేవి ఫంక్షన్ హాల్ లో సమావేశమై ఉప సర్పంచ్ ల ఫోరం మండల కమిటీని ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.అనంతరం ఆ సంఘం కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా ఎన్నికైన నాగం సరిత సుధీర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.గ్రామాల అభివృద్ధికి,ఉప సర్పంచ్ ల సమస్యల పరిష్కారానికి, స్థానిక సంస్థల బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షి ంచారు.ప్రధాన కార్యదర్శి గా నేనావత్ సురేంద్రనాయక్,కార్యదర్శిగా సామ సురేందర్ రెడ్డి, కోశాధికారిగా గంట నాగమణి రవిశంకర్,ఉపాధ్యక్షులుగా గోరంట్ల వెంకన్న,వర్కింగ్ ప్రెసిడెంట్ గా వల్లమల్ల నరేష్, మంగళపల్లి నారాయణ, మరికంటి అనసూయ,జ్యోతి, స్వరూప,నాగరాజు,భూలక్ష్మి ్మ తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేట సర్పంచ్ సాయం

రాజాపేట, అక్టోబర్ 3 ప్రభాతవార్త

రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో ఇటీవల మరణించిన, బిచ్చల బాలమల్లు కుటుంబానికి సర్పంచ్ ఇండ్ల అనూష సుమన్ శనివారం 50 కిలోల బియ్యం, వార్డు సభ్యుడు నాగారం రామచంద్రం 3 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి భోగ హరినాథ్, నాగారం రవి, చింతి గారి అంజయ్య, ఇండ్ల స్వామి, చింతిగారి రమేష్,నాగారం రాములు,కొమ్ము రవి, చిగుర్ల ప్రదీప్, బిచ్చల బాలమల్లు, బిచ్చల బాపు, ప్రవీణ్ ,ప్రకాష్, నరేష్ తదితరులు ఉన్నారు.

# సూర్యాపేట వార్త



## విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చిన ఉచిత బూట్లు



తిరుమలగిరిఅక్టోబర్ 3 ప్రభాత వార్త

తిరుమలగిరి మండల కేంద్రంలోని ఎంపీపీ ఎస్ లోతెలంగాణ ప్రభుత్వం చేత అందించబడిన ఉచిత బూట్లని విద్యార్థినీ విద్యార్థులకు మండల విద్యాధికారి ı. శాంతయ్య చేతుల మీదుగా శనివారం నాడు అందజేశారు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులందరికి అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. అశోక్ రెడ్డి , ఉపాధ్యాయినీ బి. సౌమ్యబాయి పాల్గొన్నారు.

## ఫోటో ట్రేడ్ ఎక్స్పోకు బయలుదేరిన ఫోటోగ్రాఫర్లు

తిరుమలగిరి సెప్టెంబర్ 3 ప్రభాతవార్త.



హైదరాబాదులో నిర్వహిస్తున్న ఫోటో ట్రేడ్ ఎక్స్పోకు తిరుమలగిరి మండలం నుండి ఫోటోగ్రాఫర్లు శనివారం నాడు బయలుదేరి వెళ్లారు. వెళ్లేముందు తిరుమలగిరి మండల కేంద్రంలో ఫోటో ఎక్స్పో పోస్టర్ను ఆవిష్కరించి హైదరాబాద్కు వెళ్లారు నూతన టెక్నాలజీ ఏఐ తో ఫోటోగ్రఫీ ఎంతో టెక్నాలజీ తో ముందుకు తీసుకెళ్లడం కోసం అత్యాధునిక టెక్నాలజీ తో నిర్వహించే ఈ ఫోటోషాప్ లో జరిగే కొత్త ఒడిదుడుకులను సలహా సూచనలు తెలుసుకోవడానికి వెళ్లారు వెళ్లిన వారిలో పొదిల శ్రీనివాస్ అశోక్ వేణు చింకు జైపాల్ రమేష్ శేఖర్ నగేష్ రాము సందీప్ నిమ్మల యాదగిరి సాయి శ్రీధర్ రెడ్డి రాజు ఫోటో మరియు వీడియో గ్రాఫర్లు వెళ్లారు.

## రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

తుంగతుర్తి. అక్టోబర్ 3. ప్రభాతవార్త.

✓ ఫౌండేషన్ సూర్యాపేట, శంకర కంటి హాస్పటల్ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో, సంకినేని కమలమ్మ - రామారావు గార్ల జ్ఞాపకార్థం, ఎస్.కె.ఆర్. కన్స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని అక్టోబర్ 4 నా ఆదివారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహిస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని రవీందర్ రావు. గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయిబాబా తెలిపారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో అన్ని రకాల కంటి సమస్యలు చూడబడును నని అన్నారు అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయబడిన అని తెలిపారుకంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. వైద్య శిబిరానికి వచ్చే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఆధార్ కార్డు వెంట తీసుకురావాలని సూచించారు. వైద్య శిబిర సమయంఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు చూడబడునని తెలిపాడి. సాయి కుమార్ - 7036259911 సంప్రదించాలని కోరారు.

# సీడీపీకి 'మంగళం

## ఎమ్మెల్యేల చేతికి ఎస్‌డీఎఫ్ సంకెళ్ళ

## !మూడేళ్లుగా సీడీపీ నిధులకు బ్రేక్.

## . పేరుకుపోతున్న నియోజకవర్గ సమస్యలు

## రూ.10 కోట్లతో మొదలు.. రూ.5 కోట్లకు కుదింపు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ,ప్రభాతవార్త:**

నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యేల వద్ద ఉండాల్సిన నిధులకు ప్రభుత్వం 'కత్తెర' వేసిందా? సీడీపీకి దాదాపు తలుపులు మూసి.. ఎస్‌డీఎఫ్ పేరుతో విడతల వారీగా నిధులు విడుదల చేస్తున్న విధానం ఇప్పుడు తీవ్ర చర్చకు దారితీస్తోంది. తొలి విడతలో ఒక్కో నియోజకవర్గానికి రూ.10 కోట్లు ఇచ్చిన ప్రభుత్వం.. రెండో విడతకు వచ్చేసరికి కేవలం రూ.5 కోట్లకే పరిమితం చేసింది. అదీ రాష్ట్రంలోని 76నియోజకవర్గాలకే..మరోవైపు గ్రామాలు, పట్టణాల్లో మౌలిక వసతుల సమస్యలు రోజురోజుకూ పెరుగుతుండటంతో నిధులు లేక అభివృద్ధి ఆగిందా?' అన్న ప్రశ్న ప్రజల్లో వినిపిస్తోంది.

**సీడీపీ నిధుల విడుదలపై స్పష్టత లేకపోవడం.**

. దాని స్థానంలో ఎస్‌డీఎఫ్ నిధులను ప్రత్యామ్నాయంగా వినియోగించడం.. నిధుల కేటాయింపులోనూ కోతలు పడటం.. వెరసి నియోజకవర్గ అభివృద్ధి నిధుల వ్యవస్థ గందరగోళంగా మారిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎమ్మెల్యేలు ప్రజలకు ఇచ్చిన హామీలు, స్థానికంగా వచ్చిన అభివృద్ధి వినతులు, అత్యవసర మౌలిక వసతుల పనులకు నిధులు సమకూర్చడంలో పరిమితులు ఎదురవుతున్నాయన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీడీపీ నిధులను నేరుగా విడుదల చేయకుండా ఎస్‌డీఎఫ్ పేరుతో నియోజకవర్గాలకు నిధులు కేటాయించే విధానాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా 2024 నవంబర్ 25న జీవో ఆర్‌టీ నంబర్ 299 ద్వారా రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒక్కొక్కదానికి రూ.10 కోట్ల చొప్పున మొత్తం రూ.1,190 కోట్లను మంజూరు చేసింది. ఈ నిధులను 2024–25 హెచ్‌డీఎఫ్ గ్రాంట్ కింద విడుదల చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది.అయితే రూ.10 కోట్ల నిధులకు కూడా వినియోగ పరిమితులు విధించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.2 కోట్లు, తాగునీటి సమస్యల పరిష్కారానికి రూ.కోటి వెచ్చించాలని ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. దీంతో నియోజకవర్గంలో అత్యవసరంగా ఉన్న ఇతర పనులకు ఎమ్మెల్యేలు తమ ప్రాధాన్యత మేరకు నిధులు కేటాయించే అవకాశం ఎంతమేర ఉందన్నది ప్రశ్నగా మారింది.

**రెండో విడతలో మరింత కోత..**

మొదటి విడతతో పోలిస్తే రెండో విడతలో నిధుల కేటాయింపు భారీగా తగ్గింది. 2025 నవంబర్ 1న జీవో ఆర్‌టీ నంబర్ 251 ద్వారా రాష్ట్రంలోని కేవలం 76 నియోజకవర్గాలకు మాత్రమే ఒక్కొక్కదానికి రూ.5 కోట్ల చొప్పున నిధులు మంజూరు చేశారు. అంటే తొలి విడతలో రూ.10 కోట్లు అందుకున్న నియోజకవర్గాలకు రెండో విడతలో సగం నిధులతోనే సరిపెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోనూ ఇదే పరిస్థితి. సూర్యాపేట నియోజకవర్గం మినహా 11 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒక్కొక్కదానికి రూ.5 కోట్ల చొప్పున రెండో విడత ఎస్‌డీఎఫ్ నిధులు కేటాయించారు. ఈ నిధులను 2025–26 హెచ్‌డీఎఫ్ గ్రాంట్ కింద విడుదల చేశారు.

**119 నుంచి 76కు ఎందుకు.**

.తొలి విడతలో రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలన్నింటికీ రూ.10 కోట్ల చొప్పున నిధులు విడుదల చేసిన ప్రభుత్వం.. రెండో విడతలో మాత్రం 76 స్థానాలకే రూ.5 కోట్ల చొప్పున నిధులు ఎందుకు కేటాయించిందన్న ప్రశ్న రాజకీయ, ప్రజా వర్గాల్లో చర్చనీయాంశమైంది. మిగిలిన నియోజకవర్గాలకు నిధులు ఎప్పుడు? ఎం? అన్నదానిపై స్పష్టత కోసం స్థానిక ప్రజలు ఎదురుచూస్తున్నారు.సీడీపీ నిధులకు శాశ్వతంగా తలుపులు మూసేశారా? ఎస్‌డీఎఫ్‌నే ఇకపై ప్రత్యామ్నాయంగా కొనసాగించనున్నారా? లేక ఎమ్మెల్యేల నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధుల వ్యవస్థను పునరుద్ధరిస్తారా? అన్న ప్రశ్నలకు ప్రభుత్వం స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.నిధుల కేటాయింపు తగ్గితే అభివృద్ధి పనుల వేగం తగ్గడం ఖాయం.. అభివృద్ధి పనులు ఆగితే నేరుగా నష్టపోయేది ప్రజలే. అందుకే నియోజకవర్గాల అవసరాలకు అనుగుణంగా తగినన్ని నిధులను క్రమం తప్పకుండా విడుదల చేయాలని ప్రజలు కోరుతున్నారు.సీడీపీ నిలిచిపోయింది.. ఎస్‌డీఎఫ్ పరిమితమైంది.. సమస్యలు మాత్రం పెరిగిపోతున్నాయి. ఇప్పుడు ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపైనే నియోజకవర్గ అభివృద్ధి భవిష్యత్ ఆధారపడి ఉంది!

# వడ్ల దళారులపై కొరడా ఝుళిపించాలి

## వడ్ల వ్యాపారులతో అవగాహన సదస్సులు నిర్వహించాలి

## లైసెన్స్ లేని వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి

**అనంతగిరి అక్టోబర్ 03 ప్రభాత వార్త:**

ప్రతి ఏటా అమాయక రైతులను మాయమాటలతో మోసం చేస్తూ,ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి వడ్లను కొనుగోలు చేస్తున్న దళారులు,అక్రమ వడ్ల వ్యాపారులపై అధికారులు కొరడా ఝుళిపించాలని రైతులు తీవ్రంగా డిమాండ్ చేస్తున్నారు.మండలంలో వరి కోతలు ప్రారంభం కావడంతోనే ఎక్కడెక్కడి నుండో వచ్చే దళారులు గ్రామాల్లో తిష్ట వేస్తున్నారు.రైతులకు మద్దతు ధర కంటే రెండు వందలు ఎక్కువ ఇస్తామని,నగదు ఇస్తామని,కాంటా ఖర్చు ఉండదని,బస్తాల ఖర్చు ఉండదని నమ్మబలికి రైతులను మభ్యపెడుతున్నారు. అనంతరం తూకంలో 5 నుండి 10 కిలోల వరకు మోసాలకు పాల్పడుతూ రైతుల నోటికాడి వడ్లను దోచుకుంటున్నారు. వీరు ప్రభుత్వానికి పన్ను ఎగవేస్తూ,ఎలాంటి బిల్లులు లేకుండా,లైసెన్స్ లేకుండా కోట్ల రూపాయల అక్రమ సొమ్ము వెనకేసుకుంటున్నారు.అంతేకాకుండా కొందరు దళారులు ఐకేపీ కేంద్రాల్లోని సిబ్బందితో కుమ్మక్కై రైతుల నుండి తక్కువ ధరకు కొన్న వడ్లను,బినామీ పేర్లతో మళ్లీ ఐకేపీ కేంద్రాల్లోనే ఎక్కువ ధరకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. దీంతో నిజమైన రైతుకు మద్దతు ధర అందడం లేదు.అందుకే అధికారులు వెంటనే స్పందించి గ్రామాల వారిగా వడ్ల వ్యాపారులతో అవగాహన సదస్సులు నిర్వహించాలని,లైసెన్స్ కలిగిన వ్యాపారులు మాత్రమే వడ్లను కొనుగోలు చేసే విధంగా కఠిన నిబంధనలు అమలు చేయాలని రైతులు కోరుతున్నారు.లైసెన్స్ లేకుండా గ్రామాల్లో సంచరిస్తూ వడ్లు కొనుగోలు చేసే ప్రతి దళారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి,వారి వాహనాలను సీజ్ చేయాలని,ప్రతి గ్రామంలో తనిఖీ బృందాలను ఏర్పాటు చేయాలని,రైతులకు మద్దతు ధర అందేలా చూడాలని రైతు సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు. లేనిపక్షంలో మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తేల్చి చెబుతున్నారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్యమే ధ్యేయం

**కోదాడ, అక్టోబర్ 3, ప్రభాతవార్త :**

కోదాడ నియోజకవర్గ ప్రజలకు నాణ్యమైన, మెరుగైన ఉచిత వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. శనివారం కోదాడలోని ప్రభుత్వ వైద్యశాలలో నూతనంగా నిర్మించిన ఇన్‌పేషెంట్ విభాగాన్ని స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, జిల్లా ఎస్పీ నరసింహులతో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా 30 పడకలుగా ఉన్న కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేశామని వెల్లడించారు. దీనికోసం ప్రభుత్వం రూ. 26 కోట్లు మంజూరు చేసిందని, నిర్మాణ పనులు యుద్ధప్రాతిపదికన శరవేగంగా జరుగుతున్నాయని చెప్పారు. ఆసుపత్రి పునరుద్ధరణ పనులతో పాటు నూతనంగా నిర్మించిన ఎగ్జిస్టింగ్ బ్లాక్, ఇన్‌పేషెంట్ విభాగాలు పూర్తికావడంతో వెంటనే ప్రజల వినియోగార్థం అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు. శనివారం నుంచే ఆసుపత్రిలో అన్ని రకాల ఉచిత వైద్య సేవలు అందుబాటులోకి వచ్చినందున కోదాడతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు, రోగులు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.



ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికీ మెరుగైన, నాణ్యమైన వైద్య సహాయం అందించి బాధ్యతాయుతంగా సేవలు అందించాలని వైద్యాధికారులకు, సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ, లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి పెండెం వెంకటరమణ, డీసీహెచ్‌ఎస్ వెంకటేశ్వర్లు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ దశరథ, డాక్టర్ సుబ్బారావు, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఇతర వైద్యులు, ప్రజా ప్రతినిధులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాటన్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**మోటకొండూర్, అక్టోబర్ 03, ప్రభాత వార్త:**



యాదాద్రి భువనగిరి జిల్లా కాటన్ మిల్లర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం, నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం శనివారం భువనగిరిలోని హోటల్ న్యూ వివేరాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కక్కిరాల రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారి సమక్షంలో జిల్లా నూతన అధ్యక్షుడిగా కట్కూరి నాగభూషణం, ప్రధాన కార్యదర్శిగా బొడిగం సాయికుమార్, కోశాధికారిగా బెల్లె శ్రీధర్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ.. మిల్లర్లు, ట్రేడర్లు ఐక్యంగా ఉండి కాటన్ పరిశ్రమ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మిల్లర్లు, ట్రేడర్ల సంక్షేమానికి నిరంతరం శ్రమిస్తానని నూతన అధ్యక్షుడు నాగభూషణం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గొడవర్తి శ్రీనివాస్ రావు, నందిని శ్రీనివాస్, ఖమ్మం, సిద్దిపేట జిల్లాల అధ్యక్షులు, పలువురు వ్యాపార ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలబడమే లక్ష్యం

**ఎమ్మెల్యే రూ, కోటితో డబుల్ లేన్ బ్రిడ్జి నిర్మాణం**

**చిలుకూరు, అక్టోబర్ 3, ప్రభాతవార్త**

:చిలుకూరు నుండి బేతవోలు వెళ్లే మార్గమధ్యలో రూ, కోటితో నూతనంగా నిర్మించిన డబుల్ లేన్ బ్రిడ్జిని శనివారం ఆమె ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలవడమే తమ లక్ష్యం అన్నారు, ఈ ప్రాంతంలో సుమారు 50 ఏళ్ల క్రితం నిర్మించిన బ్రిడ్జి శిథిలవస్థకు చేరుకోవడంతో ప్రజల రాకపోకల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రూ, కోటి వ్యయంతో నూతన డబుల్ లేన్ బ్రిడ్జిని నిర్మాణం చేపట్టి పూర్తి చేసినట్లు తెలిపారు, బ్రిడ్జి అందుబాటులోకి రావడంతో చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజల రాకపోకలు సుగుణమయ్యాయి అని పేర్కొన్నారు, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంతోపాటు గ్రామాల మధ్య కనెక్టివిటీని మెరుగుపరిచేందుకు అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారి నాగభూషణ్, సత్యనారాయణ, ఎంపీడీవో ముక్క పార్టీ నరసింహారావు, సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగక్యాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడవల్లి పుల్లారావు, బజ్జూరి వెంకటరెడ్డి, కోటిరెడ్డి, బొలిశెట్టి నాగేంద్రబాబు, ఎస్. కె సొందుమియా వివిధ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# వచ్చే ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి సీఎం కావాలని మోకాళ్లపై నడక

**యాదగిరిగుట్ట అక్టోబర్ 03, (ప్రభాత వార్త):**



ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రెండోసారి సీఎం కావాలని జనగాం జిల్లా బచ్చన్నపేట మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన బొడ్డు ప్రవీణ్ అనే భక్తుడు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం మోకాళ్లపై వెళ్లి లక్ష్మీనరసింహ స్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.చేయని నేరానికి 16 నెలలు జైల్లో ఉన్న భయపడక ప్రజలనే నమ్ముకుని అధిక మెజార్టీ సాధించడం జరిగింది. ఈ రోజు కూడా జగనన్నను ఇబ్బందుల గురి చేస్తే 2019లో జరిగిన విధంగా మళ్ళీ ఏపీ ప్రజలు కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్తారని బొడ్డు